News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :241 | ఖమ్మం | బుధవారం, అక్టోబర్ 16, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తీవ్ర అల్పపీడనం.. వాయు'గండం'

- దక్షిణ కోస్తా, రాయలసీమలో అత్యంత భారీ వర్షాలు
- కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు: ఐఎండీ
- గురువారం నెల్లూరు-పుదుచ్చేరి మధ్య తీరం దాటే అవకాశం

వివరాలు 2లో..



## దేశాభివృద్ధిలో తెలంగాణ కీలకం




### పార్టీలు వేరైనా దేశప్రగతే ముఖ్యం



ఇక్కడి ప్రజలు కష్టపడి పని చేస్తారు

- దేశ భద్రతలో వీఎల్ఎఫ్ ది ముఖ్యపాత్ర
- అత్యాధునిక పరికరాలతో రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తాం
- వీఎల్ఎఫ్‌తో ఎలాంటి ముప్పు కలుగదు
- స్థానికులకు ఉద్యోగావకాశాలు వస్తాయి
- దేశ రక్షణకు అందరం ఒక్కటవుదాం
- దివంగత మాజీ రాష్ట్రపతి కలాం జయంతి రోజు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్


వివరాలు 2లో..



### ఆ విషయంలో రాజకీయాలు చేయం... చేయనివ్వం.. కేంద్రం వెంటే ఉంటాం

- వికారాబాద్ జిల్లాలో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారని ఆగ్రహం
- దేశభద్రత విషయంలో రాజకీయాలు సరికాదని సూచన
- పార్టీలు, సిద్ధాంతాలు వేరైనా భద్రత, రక్షణ విషయంలో కేంద్రంతో కలిసే ఉంటామన్న సీఎం

## రెండు రాష్ట్రాల్లో ఎన్నికల నగారా



మహారాష్ట్రలో ఒకే దశలో పోలింగ్
జార్ఖండ్‌లో రెండు విడతలు

48 అసెంబ్లీ, వయనాడ్, నాందేడ్ ఎంపీ సీట్లకు బైపోల్

02 ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ చేసిన ఈసీ

వివరాలు 2లో..


### మహారాష్ట్ర (288 సీట్లు)





| | |
|---|---|
| నోటిఫికేషన్ | అక్టోబర్ 22 |
| నామినేషన్‌కు ఆఖరి తేదీ | అక్టోబర్ 29 |
| స్క్రూటినీ | అక్టోబర్ 30 |
| ఉపసంహరణ | నవంబర్ 04 |
| పోలింగ్ | నవంబర్ 20 |
| ఫలితాలు | నవంబర్ 23 |

### జార్ఖండ్ (81 సీట్లు)



| | ఫేజ్–1 (43) | ఫేజ్–2 (38) |
|---|---|---|
| నోటిఫికేషన్ | అక్టోబర్ 18 | అక్టోబర్ 22 |
| నామినేషన్‌కు ఆఖరి తేదీ | అక్టోబర్ 25 | అక్టోబర్ 29 |
| స్క్రూటినీ | అక్టోబర్ 28 | అక్టోబర్ 30 |
| ఉపసంహరణ | అక్టోబర్ 30 | నవంబర్ 01 |
| పోలింగ్ | నవంబర్ 13 | నవంబర్ 20 |
| ఫలితాలు | నవంబర్ 23 | నవంబర్ 23 |

## వైసీపీ కీలక నేత సజ్జలపై లుక్ అవుట్ నోటీస్.. ఢిల్లీ విమానాశ్రయంలో అడ్డగింత!

- ముంబై నటి కాదంబరి జెత్వానీపై వేధింపుల కేసు
- నిందితులుగా సజ్జల, అవినాశ్, తలశిల తదితరులు
- నిందితులపై పోలీసుల లుక్ అవుట్ నోటీసులు



బాలీవుడ్ నటి కాదంబరి జెత్వానీపై వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొం టున్న వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై లుక్ అవుట్ నోటీసు జారీ అయిం ది. దీంతో ఆయనను ఢిల్లీ విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డుకు న్నారు. తనను అడ్డుకోవడంపై ఆయన అసహనం

వివరాలు 2లో..

## ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యం..

### ఎగ్జిట్‌పోల్స్‌కు శాస్త్రీయత లేదు: సీఈసీ రాజీవ్ కుమార్ కీలక వ్యాఖ్యలు




- ఎగ్జిట్ పోల్స్‌కు ఎలాంటి శాస్త్రీయత లేదన్న సీఈసీ
- అంచనాలతో ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందన్న ఎన్నికల సంఘం
- ఎగ్జిట్ పోల్స్ విషయమై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన
- ఈవీఎం ట్యాంపరింగ్‌ను తోసిపుచ్చిన సీఈసీ

వివరాలు 2లో..

## అంతర్జాతీయ డిజిటల్ నిబంధనావళి

- ఏఐ వినియోగంలో నైతిక విలువలు అవసరం
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

దిల్లీ: విమాన రంగానికి ప్రపంచవ్యాప్త నియమావళి ఉన్నట్లుగానే.. డిజిటల్ సాంకేతికత వినియోగంపై నా అంతర్జాతీయ స్థాయిలో ఒక నియమావళి ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించే సమయంలో నైతిక విలువలు పాటించాలనీ అన్నారు. డిజిటల్‌గా అనుసంధానమైన ప్రపంచంలో, భద్రతను విస్మరించడానికి వీలు లేదని పేర్కొన్నారు. నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలికమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ (డబ్ల్యూటీఎస్‌ఏ)–2024ను దిల్లీలోని భారత్ మండపంలో ప్రధాని మోదీ మంగళవారం ప్రారంభించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ (ఐఎమ్‌సీ) 8వ ఎడిషన్‌ను కూడా

వివరాలు 2లో..



## ఐటీఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం...

- స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు అంశంపై అధికారులకు దిశానిర్దేశం
- స్కిల్ సెన్సస్ పైనా సమీక్ష
- మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయెలరీ పార్కు ఏర్పాటుపై చర్చ

రాష్ట్రంలోని ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్య పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం లభించే విధంగా పాఠ్య ప్రణాళికను ప్రక్షాళన చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.



వివరాలు 2లో..

## ఐఏఎస్ లకు చుక్కెదురు...

### డీవోపీటీ ఇచ్చిన ఆదేశాలు పాటించాల్సిన్న క్యాట్



- ఇటీవల సొంత రాష్ట్రాల క్యాడర్ లకు పలువురు ఐఏఎస్ ల బదిలీ
- క్యాట్ ను ఆశ్రయించిన ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, సృజన
- ఐఏఎస్ ల పిటిషన్లను విచారించిన క్యాట్
- డీవోపీటీ ఉత్తర్వులపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరణ

వివరాలు 2లో..

## భేషజాలు వద్దు.. అందరిని కలుపుకోని పోవాలె

- క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదు
- ఇంచార్జిలు అందరిని కలుపుకోని పోవాలె
- ఉమ్మడి మెదక్‌జిల్లా నాయకులకు టీపీసీసీ చీఫ్‌వార్నింగ్



వివరాలు 2లో..

## మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలు.. భట్టి, ఉత్తమ్, సీతక్కకు ఏఐసీసీ కీలక బాధ్యతలు



- మహా అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్ అబ్జర్వర్లుగా నియమించిన ఏఐసీసీ
- ఝార్ఖండ్‌లో పరిశీలకుడిగా డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క
- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఏఐసీసీ

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా మారారు

- కానిస్టేబుళ్ల లీవ్ మాన్యువల్ ను మార్చారని హరీశ్ విమర్శ
- టీఏను 7 రోజులకు కుదించారని మండిపాటు
- పోలీస్ స్టేషన్ల నిర్వహణకు నిధులు విడుదల చేయడంలేదన్న హరీశ్



అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోలీస్ కానిస్టేబుళ్లకు

వివరాలు 2లో..

## ఇలాంటి ఐరన్ ఫెన్సింగ్ ఏ దేశాధ్యక్షుడి ఇంటికీ లేదు

- తాడేపల్లిలో జగన్ ఇంటి ఫెన్సింగ్ కు రూ.12.85 కోట్లు దుర్వినియోగం చేశారన్న పట్టాభి
- గ్రేట్ ఫెన్సింగ్ ఆఫ్ తాడేపల్లి ప్యాలెస్ అంటూ విమర్శలు
- ప్రపంచంలో ఇలా ఎవరూ నిర్మించుకోలేదని వ్యాఖ్యలు



వివరాలు 2లో..

# దేశాభివృద్ధిలో తెలంగాణ కీలకం

రాజకీయాలు వేరు దేశ భద్రత వేరని.. దేశ భద్రత విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. దామగుండంలో నిర్మించనున్న నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కృషి అభినందనీయమని కొనియాడారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండంలో ఏర్పాటు చేయనున్నవెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడార్ స్టేషన్‌కు శంకు స్థాపన కార్యక్రమానికి రాజ్ నాథ్ సింగ్ చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరు ఉందని.. దేశాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం కీలకంగా మారిందని అన్నారు. కమ్యూనికేషన్ విషయంలో దామగుండం రాడార్ స్టేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తోందని తెలిపారు. దేశ రక్షణలో వీఎల్ఎఫ్ స్టేషన్‌తో అనేక విధాలుగా ప్రయోజనం ఉంటుందని చెప్పారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్ దిశగా అడుగులు వేయాలని.. సాంకేతిక యుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం జయంతి నాడు నేవీ రాడార్ స్టేషన్ కు హైదరాబాద్‌లో భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశ కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టంగా ఉందని.. దానిని మరింత స్ట్రాంగ్‌గా చేసుకోవడం అనివార్యమన్నారు. త్రివిధ దళాల్లో అత్యాధునికి టెక్నాలజీని ఉపయోగిస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో ఇండో ఫసిఫిక్ బెల్టులో సవాళ్లు పెరిగాయని.. సముద్ర ఖనిజ సంపదపై అన్ని దేశాలు దృష్టి పెట్టాయన్నారు. సముద్రాలపై ఆధిపత్యం సాధిస్తేనే దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందన్న రాజ్‌నాథ్ సింగ్. సముద్రాలపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతగానో ఉపయోగపడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ విషయంలో రాజకీయాలు చేయం... చేయనివ్వం.. కేంద్రం వెంటే ఉంటాం

దేశ రక్షణ విషయంలో మేం రాజ కీయాలు చేయం... చేయనివ్వ మని... తమ ప్రభుత్వం కేంద్రం వెంటే ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... ఈ రాడార్ కేంద్రం ద్వారా దేశ రక్షణ రంగం విషయంలో కేంద్రం మరో అడుగు ముందుకు వేసిందన్నారు.దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరు ఉందని వెల్లడించారు. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు వికారాబాద్ జిల్లా అత్యంత వ్యూహాత్మక ప్రాంతమన్నారు. కానీ కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. దేశ భద్రత, రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. అలాగే దేశ భద్రత విషయంలో రాజకీయాలు ఏమాత్రం సరికాదన్నారు.ఈ ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదనే ఈ ప్రాజెక్టును కొనసాగించేందుకు తామూ ముందుకు వచ్చామన్నారు. దేశ భద్రతకు హైదరాబాద్ చాలా కీలకమైన ప్రాంతమన్నారు. ఈ విషయంలో తాము ఎప్పుడూ కేంద్రం వెంటే ఉంటామని స్పష్టం చేశారు.మన పార్టీలు వేరు... సిద్ధాంతాలు వేరు కావొచ్చు... కానీ దేశ భద్రత, రక్షణ విషయంలో మాత్రం ఎప్పుడూ మీతో కలిసే ఉంటామని రాజ్‌నాథ్ సింగ్‌ను ఉద్దేశించి చెప్పారు. దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్టుల్లో తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నేవీ కాలేజీలో 25 శాతం సీట్లు స్థానికులకు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఐటీఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం...

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... తమ హయాంలో ఐటీఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. రాబోయే అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనా విధానానికి అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ విభాగం పనిచేయాలని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ విభాగం చేపట్టే కార్యక్రమాల్లో అంతిమంగా మెరుగైన ఫలితాలు రావాలని లోకేశ్ స్పష్టం చేశారు.

ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా అనంతపురంలో ఆటోమోటివ్, కడప, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో బయోఫ్యూయల్, గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాలపై ప్రభుత్వం ఫోకస్ చేస్తోందని వివరించారు. ఆయా ప్రాంతాల్లోని ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు సంబంధిత రంగాల్లో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు.

విదేశాల్లో బ్లూకాలర్ జాబ్స్ కు విపరీతమైన డిమాండ్ ఉందని, డిమాండ్ ఉన్న బ్లూకాలర్ జాబ్స్ ను గుర్తించి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నారా లోకేశ్ సూచించారు. ఒక్క జపాన్ లోనే 50 వేల మంది బ్లూకాలర్, నర్సింగ్ ఉద్యోగుల అవసరం ఉందని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా 29 మోడల్ కెరీర్ సెంటర్లు మంజూరు కాగా, 12 ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలుపగా, మిగిలినవి కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు.

**నెలాఖరు నాటికి స్కిల్ సెన్సస్ పూర్తి చేయాలి**

మంగళగిరి నియోజకవర్గంలో కొనసాగుతున్న స్కిల్ సెన్సస్ పురోగతిపైనా మంత్రి లోకేశ్ సమీక్షించారు. ఇప్పటివరకు 63,966 గృహాల్లోని 1,12,680 మందికి (42%) నైపుణ్య గణన పూర్తయిందని చెప్పారు. నియోజకవర్గంలో నెలాఖరు నాటికి స్కిల్ సెన్సస్ పూర్తిచేయాలని, ఇక్కడ గుర్తించిన లోపాలను సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ కు శ్రీకారం చుడతామని అన్నారు. స్కిల్ సెన్సస్ డేటాను ఇన్ఫోసిస్ వంటి ప్రఖ్యాత సంస్థలతో ప్రీవాలిడేషన్ నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా రాబోయే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్కిల్ సెన్సస్ డేటా సిద్ధం చేయాలని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులతో రాష్ట్రంలోని ప్రధాన కంపెనీల హెచ్ఆర్ లతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకోవాలని సూచించారు.

**మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయెలరీ పార్క్ ఏర్పాటు**

మంగళగిరి నియోజకవర్గంలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. కర్నాటకలోని ఉడిపిలో ఉన్న జెమ్స్ అండ్ జ్యూయలరీ సెంటర్ ను అధ్యయనం చేశామని, త్వరలో ఆ సంస్థ అధికారులను రాష్ట్రానికి ఆహ్వానించి, వారి సూచనలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

విశాఖపట్నంలో 7 ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని లోకేశ్ కోరారు. స్కిల్ డెవలప్ మెంట్ విభాగం అభివృద్ధి చేస్తున్న నైపుణ్యం పోర్టల్ ను కేంద్ర ప్రభుత్వ జాబ్ పోర్టల్ తో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

# ఇలాంటి ఐరన్ ఫెన్సింగ్ ఏ దేశాధ్యక్షుడి ఇంటికీ లేదు

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విలాసాల కోసం వందల వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ విలాసాలకు ఖర్చు చేసిన వాటి నిదర్శనాలు ప్రత్యక్షంగా ప్రతిరోజు కనిపిస్తున్నాయని విమర్శించారు. అది తాడేపల్లి ప్యాలెస్ అయినా, రుషికొండ ప్యాలెస్ లోని బాత్ టబ్ లు అయినా... ఇలా ఒకటేమిటి... కబోర్డ్ ల నుంచి మసాజ్ టేబుళ్ల వరకు నిధులు విచ్చలవిడిగా ఖర్చు చేశారని ధ్వజమెత్తారు. "పేదలకు దక్కాల్సిన సొమ్మును ఇష్టానుసారంగా తినేసి... సొంత ఖజానాకు చేర్చుకుని... మిగిలింది తన విలాసాల కోసం ఖర్చు చేశాడు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ భారీ ఎత్తున ఇనుప కంచెను పెట్టుకున్నాడు. ఈ విధంగా ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా, దేశ ప్రధాని అయినా, దేశ అధ్యక్షుడైనా... ప్రపంచంలో ఇలా ఎవరైనా నిర్మించుకున్నారా? తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప కంచె దాదాపు 25%-%30 అడుగులు ఉంటుంది. జగన్ ఇంటి సమీపంలోనే ఎంతో మంది పేదవాళ్లు తమ కష్టంతో రూపాయి రూపాయి కూడబెట్టుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. జగన్ ఈ పేద వాళ్ల మొహం చూడకూడదని ఆ పేద వాళ్ల ఇళ్లను కూల్చేసి రహదారి, చుట్టూ గ్రీనరీ, డిజైనర్ లైట్లు ఏర్పాటు చేసుకున్నారు. ఆ రోడ్డులోకి ఏ సామాన్యమైన వ్యక్తిని కూడా అనుమతించలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రోడ్డులో ప్రయాణించడానికి సామాన్యులకు అనుమతులిచ్చారు. ది గ్రేట్ వాల్ ఆఫ్ చైనా లాగా... ది గ్రేట్ ఫెన్సింగ్ ఆఫ్ తాడేపల్లి ప్యాలెస్ ని చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ప్రపంచంలో ఎవరూ కూడా ఇంటి చుట్టూ ఇలాంటి ఇనుప కంచెను ఏర్పాటు చేసి ఉండరు. జీఏడీ విడుదల చేసిన అధికార సమాచారం మేరకు ఇనుప కంచె ఏర్పాటుకు 12 కోట్ల 85 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. భద్రత పేరుతో అమరారెడ్డి కాలనీలోని ఇళ్లను రాత్రికి రాత్రే ధ్వంసం చేశారు. దీంతో 318 పేదల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇళ్లు కూల్చే రోజు మహిళలు అని కూడా చూడకుండా ఈడ్చిపడేశారు. ఇనుప కంచె ఏర్పాటు చేసుకుని లోపల పిల్లిలా ఉండటం సింహం లక్షణమా... ఇది చూస్తే పిల్లి కూడా సిగ్గు పడుతుంది. జగన్ భయం ఖర్చు 12 కోట్ల 85 లక్షల రూపాయలా? గతంలో హిట్లర్ కూడా ఇలానే ఉండేవాడు. రాష్ట్రపతి భవన్ చుట్టూ కూడా ఇలాంటి కంచె లేదు. దేశ అధ్యక్షుడు కంటే జగన్ కు ఏమైనా అధికంగా ముప్పు ఉందా? భారతదేశ రాష్ట్రపతి కంటే జగన్ ఏమైనా వీవీఐపీనా.. ఇలాంటి ఇనుప కంచె దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇంటి చుట్టూ కూడా లేదు. లిబియాలో గడాఫి ప్యాలెస్ చుట్టూ, ఇరాక్ లో సద్దామ్ హుస్సేన్ ప్యాలెస్ చుట్టూ కూడా పెద్ద పెద్ద గోడలు ఉండేవి. ఎవరైతే ప్రజలను అణిచివేసి నియంతలా వ్యవహరిస్తారో వాళ్లకి మాత్రమే ఇనుప కంచెలు ఏర్పాటు చేసుకుంటారు. చంద్రబాబు నాయుడు ఇంట్లో లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రతిరోజు కొన్ని వందల మంది వస్తున్నారు. ఇదీ ప్రజా పరిపాలన అంటే. ఈ ఇనుప కంచెకే కాకుండా రంగులకు రూ.3 వేల కోట్లు, సర్వే రాళ్లపైనా జగన్ బొమ్మలకు రూ.700 కోట్లు, రుషికొండపై విలాసవంతమైన భవనం నిర్మించుకోవడానికి రూ.600 కోట్లు, సాక్షి దినపత్రికకు యాడ్స్ పేరుతో రూ.500 కోట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలపైన జగన్ బొమ్మలకు రూ.13 కోట్లు, తాడేపల్లి ప్యాలెస్ లో వివిధ రకమైన ఖర్చులకు రూ.15 కోట్లు, ఎగ్ పఫ్ లకు రూ.3 కోట్ల 60 లక్షలు... ఈ విధంగా దాదాపుగా రూ.5000 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఫర్నిచర్ ను తిరిగి ఇవ్వమంటే... ది

చెక్కు రాసి ఇస్తా అంటున్నావు... ఫర్నిచర్ తిరిగి ఇవ్వడానికి చెక్కు రాయడం కాదు... ఈ రూ.5000 కోట్లకు చెక్కు రాయి.. స్పీకర్ హోదాలో అప్పటి ప్రభుత్వం కోడెల శివప్రసాద్ కు ఫర్నిచర్ కేటాయిస్తే దానిపై కూడా బ్లూ మీడియాలో లేనిపోని రాతలు రాసి.. ఆయన్ను దొంగగా చిత్రీకరించి... మనోవేదనకు గురిచేశారు. మా అభిమాన నాయకుడు కోడెల శివప్రసాద్ పై అకారణంగా నిందలు వేసి ఆయన మరణానికి కారకుడివయ్యావు. మరి ఇప్పుడు నువ్వు ప్రజాధనం దుర్వినియోగం చేసి ఖర్చు చేసిన రూ.5000 కోట్ల రూపాయలకు ఏమి సమాధానం చెబుతావు?" అంటూ పట్టాభి ప్రశ్నించారు.

# అంతర్జాతీయ డిజిటల్ నిబంధనావళి

- మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని ఏమన్నారంటే..

**ఏం చేయాలి.. ఏం చేయకూడదు**

డిజిటల్ నిబంధనలు కేవలం వ్యక్తిగత గోప్యతను కాపాడడం, తప్పుడు సమాచారాన్ని నిలువరించడం, టెక్ దిగ్గజాలకు బాధ్యతను గుర్తుచేయడం వంటి సామాజిక ప్రాముఖ్యతలకే పరిమితం కాదు. వస్తువులు, సేవల వాణిజ్యం కూడా డేటా ప్రసారంపైనే ఆధారపడి ఉంటుందన్న విషయం గుర్తుంచుకోవాలి. సరిహద్దుల్లేని డేటా వల్ల సైబర్ ముప్పు పొంచి ఉంటుంది కాబట్టి సాధారణ ప్రజల భద్రత కోసం 'చేయాల్సినవి, 'చేయకూడనివి' ఏంటనే అంశాలను స్పష్టంగా రూపొందించాలి. అంతర్జాతీయ సంస్థలు ఇందుకు బాధ్యత తీసుకోవాలి.

**అభివృద్ధికి కొత్త తలుపులు..**

దేశాల మధ్య ఉండే వైవిధ్యాన్ని గౌరవిస్తూనే నైతిక ఏఐ, డేటా గోప్యత ప్రమాణాలతో పాటు భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేలా భద్రమైన, అందిపుచ్చుకోగలిగే ప్రమాణాలను తీసుకురావాలి. ప్రపంచంతో భారత్ అనుసంధానం కావడమే మా లక్ష్యం. అభివృద్ధికి కొత్త తలుపులు తెరవడమే ధ్యేయం. డిజిటల్ మార్పు విషయంలో ఏ దేశం, ఏ ప్రాంతం వెనకబడి ఉండరాదు.

**డిజిటల్ లావాదేవీల్లో 40% వాటా మనదే**

టెలికాం, సంబంధిత సాంకేతికత విషయంలో ముందుకెళుతున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. ఇక్కడ 120 కోట్ల మంది మొబైల్ వినియోగదార్లు, 95 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదార్లున్నారు. మొత్తం ప్రపంచంలో 40 శాతానికి పైగా డిజిటల్ లావాదేవీలు ఇక్కడే జరుగుతున్నాయి. డిజిటల్ అనుసంధానంతో, సమాజంలోని చివరి వ్యక్తి వరకు ప్రత్యక్షంగా సేవలు అందించగలుగుతున్నాం. దశాబ్దకాలంలో మొబైల్ దిగుమతి దేశం నుంచి, ఎగుమతి దేశంగా భారత్ మారింది. 2014లో దేశంలో 2 మొబైల్ తయారీ యూనిట్లు ఉంటే,. ఇప్పుడు ఆ సంఖ్య 200పైకి చేరింది. మా డిజిటల్ మౌలిక వసతులను ప్రపంచంతో పంచుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం.

# భేషజాలు వద్దు.. అందరిని కలుపుకోని పోవాలె

నియోజకవర్గ ఇంచార్జిలు భేషజాలకు పోకుండా సమన్వయంతో పనిచేయాలని టీపీసీసీ చీఫ్‌మహేశ్‌కుమార్‌గౌడ్ సూచిం చారు. గాంధీభవన్‌లో మెదక్ ఉమ్మడి జిల్లా నాయకుల సమావేశంలో పీసీసీ చీఫ్ మాట్లాడారు. పార్టీలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని వార్నింగ్‌ఇచ్చారు. స్థానిక సంస్థల, ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోని, కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ స్కీంలను జనాల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రౌండ్‌లెవల్ లో పార్టీ కోసం నాయకులంతా మరింత గట్టిగా పనిచేయాలన్నారు. నియోజకవర్గ ఇంచార్జిలు అందరినీ కలుపుకొని పోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు.

**పార్టీకి మెదక్ కీలకం**

కాంగ్రెస్ పార్టీకి మెదక్‌తో అత్యంత ప్రాముఖ్యత ఉందని, ఇక్కడ గతంలో ఇందిరాగాంధీ ఎంపీగా పనిచేశారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్‌మున్షీ అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులతో జరిగిన సమీక్షలో ఆమె మాట్లాడారు.. మెదక్ లో కేసీఆర్, హరీశ్‌రావు లాంటి బీఆర్ఎస్ నాయకులు ఉన్నాయని ఈ క్రమంలో పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో మంచి ఫలితాలు తీసుకువచ్చేలా పనిచేయాలని సూచించారు. మొన్నటి ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి వెళ్లాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. నాయకులు పట్టుదల, సమన్వయంతో పనిచేస్తే మంచి రిజల్ట్స్ వస్తాయన్నారు.

# తీవ్ర అల్పపీడనం.. వాయు'గండం'

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తీవ్ర అల్పపీడనం పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం సాయంత్రం వాయుగుండంగా బలపడింది. ఇది ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా తీరాల వైపు కదులుతోందని, ఇది గురువారం పుదుచ్చేరి, నెల్లూరు మధ్య తీరాన్ని తాకవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, వైఎస్సార్, చిత్తూరు జిల్లాల్లో ఆకస్మిక వరదలకు ఆస్కారముందని పేర్కొంది. బుధ, గురువారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని, గరిష్ఠంగా గంటకు 60 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు స్టెల్లా తెలిపారు. పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం కొనసాగు తోంది. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు అత్యధికంగా నెల్లూరు జిల్లా కావలిలో 15 సెం.మీ. వర్షపాతం నమోదైంది. అద్దంకి (బాపట్ల జిల్లా)-14 సెం.మీ., కందుకూరు (నెల్లూరు)-12, కోడూరు (వైఎస్సార్)లో 10 సెం.మీ. వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వాన పడింది. హోంమంత్రి వంగలపూడి అనిత మంగళవారం విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని సందర్శించి, అధికారులతో మాట్లాడారు. రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు.

# మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలు.. భట్టి, ఉత్తమ్, సీతక్కకు ఏఐసీసీ కీలక బాధ్యతలు

తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కలకు ఏఐసీసీ కీలక బాధ్యతలను అప్పగించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్ అబ్జర్వర్లుగా వారిని నియమించింది. మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ముగ్గురికి చోటు దక్కింది.మహారాష్ట్రలోని ఐదు డివిజన్లకు 11 మందిని నియమించగా... ఇందులో ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క ఉన్నారు. ఇక, ఝార ండ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కతో పాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని పరిశీలకులుగా నియమించారు.

# ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యం..

ఎగ్జిట్ పోల్స్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. మహారాష్ట్ర, ఝార ండ్ ఎన్నికల షెడ్యూల్ విడుదల సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ... ఎగ్జిట్ పోల్స్‌కు ఎలాంటి శాస్త్రీయత లేనప్పటికీ భారీ అంచనాలను సృష్టిస్తున్నాయన్నారు. ఇలాంటి అంచనాలతో ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందన్నారు. ఎగ్జిట్ పోల్స్ విషయంలో మీడియా సహా అందరూ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ముఖ్యంగా, మీడియా సంస్థలకు స్వీయ నియంత్రణ అవసరమని స్పష్టం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌తో తమకు సంబంధం ఉండదని స్పష్టం చేశారు. అయితే శాంపిల్ సైజ్ (సర్వే పరిధి) ఏమిటి? ఎక్కడ చేశారు? ఫలితాలు అందుకు అనుగుణంగా రాకుంటే బాధ్యత ఎవరిది? అనే విషయమై భాగస్వామ్య పక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. అంచనాలు, వాస్తవ ఫలితాల మధ్య అంతరం నిరాశకు దారి తీస్తుందన్నారు.

**ఈవీఎం ట్యాంపరింగ్‌ను తోసిపుచ్చిన రాజీవ్ కుమార్**

ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలను రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా ప్రజలే ఈ ప్రశ్నలకు సమాధానాలిస్తారన్నారు. ఈవీఎంలు 100 శాతం ఫుల్ ప్రూఫ్‌గా ఉన్నాయని తెలిపారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు నిరాధారమైనవన్నారు.

# ఐఏఎస్ లకు చుక్కెదురు...

# డీవోపీటీ ఇచ్చిన ఆదేశాలు పాటించాలన్న క్యాట్

తాము ప్రస్తుతం విధులు నిర్వర్తించే చోటే కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించిన తెలంగాణ, ఏపీ ఐఏఎస్ అధికారులకు చుక్కెదురైంది. వారి పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది. గతంలో ఏపీకి కేటాయించినా ఇంకా తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఆమ్రపాలి, వాణీప్రసాద్, వాకాటి కరుణ... తెలంగాణకు కేటాయించినా ఏపీలో విధులు నిర్వర్తిస్తున్న సృజనను తమ సొంత క్యాడర్ రాష్ట్రాలకు వెళ్లాల్సిందిగా ఇటీవల డీవోపీటీ ఆదేశాలు ఇచ్చింది. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ పై నలుగురు ఐఏఎస్ లు క్యాట్ లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని క్యాట్ ను కోరారు. ఈ పిటిషన్లపై క్యాట్ నేడు విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతున్నామని వారు క్యాట్ కు విన్నవించారు. ఈ నెల 16న రిలీవ్ కావాలని డీవోపీటీ ఆదేశాలు ఇచ్చిందని, అయితే, హైకోర్టు ఆదేశాల మేరకు ఐఏఎస్ ల అభ్యర్థనను డీవోపీటీ పరిశీలించాలని న్యాయవాదులు కోరారు. డీవోపీటీ నేరుగా నిర్ణయం తీసుకోకుండా, ఏక సభ్య కమిటీని నియమించిందని, కానీ, ఐఏఎస్ ల కేటాయింపుపై నిర్ణయాధికారం డీవోపీటీకే ఉంటుందని వారు స్పష్టం చేశారు. అలాంటప్పుడు ఏక సభ్య కమిటీ సిఫారసును డీవోపీటీ ఎలా అమలు చేస్తుందని న్యాయవాదులు ప్రశ్నించారు. ఏక సభ్య కమిటీ డీవోపీటీకి ఇచ్చిన నివేదికను ఐఏఎస్ లకు ఇవ్వలేదని వారు క్యాట్ దృష్టికి తీసుకెళ్లారు. కమిటీ నివేదికను ఐఏఎస్ అధికారులకు ఇవ్వకుండానే డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆరోపించారు. ఈ వాదనలు విన్న క్యాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరదల కారణంగా ఏపీలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటప్పుడు ఏపీకి వెళ్లి వరద ప్రాంతాల్లో ప్రజలకు సేవ చేయాలని లేదా? అని సూటిగా ప్రశ్నించింది. డీవోపీటీ ఏక సభ్య కమిటీని నియమించినప్పుడే ఐఏఎస్ లు ఎందుకు స్పందించలేదని నిలదీసింది. ఎందుకు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయలేదని క్యాట్ ప్రశ్నించింది. ఇలాంటి పరిస్థితుల్లో డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

## వైసీపీ కీలక నేత సజ్జలపై లుక్ అవుట్ నోటీస్..

# ఢిల్లీ విమానాశ్రయంలో అడ్డగింత!

- మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేసినట్టు తెలిసింది. తాను ఇప్పుడే విదేశాల నుంచి వచ్చానని వారికి వివరించారు. దీంతో ఆయనను ఏపీకి వెళ్లేందుకు అధికారులు అనుమతించినట్టు సమాచారం.అయితే, అప్పటికే హైదరాబాద్ వెళ్లే విమానం టేకాఫ్ కావడంతో మరో విమానం కోసం వేచి చూడాల్సి వచ్చింది. జెత్వానీ కేసులో సజ్జలతోపాటు వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్, తలశిల రఘురాంపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేసినట్టు తెలిసింది. కాగా, టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అవినాశ్, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి కూడా నిందితులుగా ఉన్నారు.

# మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఇదే... నవంబర్ 23న ఫలితాలు

మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల ఎన్నికల నగారా మోగింది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు ప్రకటించింది. మహారాష్ట్రలో ఒకే దశలో, ఝార్ఖండ్‌లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. మహారాష్ట్రలో నవంబర్ 20న, ఝార్ఖండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న చేపట్టనున్నట్లు తెలిపారు.మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్అక్టోబర్ 22న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్అక్టోబర్ 29 వరకు నామినేషన్ల స్వీకరణనవంబర్ 4 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువునవంబర్ 20న పోలింగ్‌నవంబర్ 23న ఓట్ల లెక్కింపు ఝార్ఖండ్ ఎన్నికల షెడ్యూల్అక్టోబర్ 18న మొదటి దశ, అక్టోబర్ 22న రెండో దశ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్అక్టోబర్ 25 వరకు మొదటి దశ, అక్టోబర్ 29 వరకు రెండో దశ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణఅక్టోబర్ 30 వరకు మొదటి దశ, నవంబర్ 1 వరకు రెండో దశ నామినేషన్ల ఉపసంహరణకు గడువునవంబర్ 13న మొదటి దశ, నవంబర్ 20న రెండో దశ పోలింగ్‌నవంబర్ 23న ఓట్ల లెక్కింపుమహారాష్ట్రలో 288 నియోజకవర్గాలు ఉన్నాయి. 9.63 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 20.93 లక్షలమంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 1,00,186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఝార్ఖండ్‌లో 81 నియోజకవర్గాలు ఉండగా, 2.6 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 11.84 లక్షల మంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా మారారు

- మొదటి పేజి తరువాయి

జరుగుతున్న శ్రమ దోపిడీపై అసెంబ్లీలో రేవంత్ మాట్లాడారని... ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మరోలా వ్యవహరిస్తున్నారని చెప్పారు.

తెలంగాణ స్పెషల్ పోలీస్ కానిస్టేబుళ్లకు 15 రోజులకు ఒకసారి బదులు... నెలకు ఒకసారి ఇంటికి వెళ్లేలా లీవ్ మాన్యువల్ ను మార్చారని విమర్శించారు. కుటుంబాలకు వారాల పాటు దూరం చేయడమే పోలీసులకు మీరు ఇచ్చిన దసరా, దీపావళి గిఫ్ట్ అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏఆర్, సివిల్, ఇతర విభాగాల పోలీసులకు 15 రోజుల టీఏ ఇచ్చేదని... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని 7 రోజులకు కుదించిందని హరీశ్ విమర్శించారు. సివిల్ పోలీసులు ఉపయోగించే వాహనాల డీజిల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలీస్ స్టేషన్ల నిర్వహణకు నిధులు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. ఈ నిధుల కోసం సీఐలు ప్రభుత్వం వద్ద పైరవీలు చేసే దుస్థితి వచ్చిందని అన్నారు.

## పెండింగ్ లో ఉన్న విశ్వకర్మ లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేయాలి



**వేములపల్లి సీకే న్యూస్ అక్టోబర్ 15 :**మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న 100మంది పీఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారుల జాబితా సకాలంలో పూర్తి చేయాలని గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమం భరత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారుల ఎంపిక గ్రామపంచాయతీలో కుంటుపడిందని శెట్టిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 2 నెలల నుండి 100 మంది విశ్వకర్మ యోజన పథకంకు అర్హత కలిగిన లబ్ధిదారులు ఉన్నారని అయినా గ్రామ పంచాయతీ నుండి ఎంపిక చేయకపోవడంతో లబ్ధిదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని గ్రామపంచాయతీ సిబ్బంది ఇప్పటికైనా తక్షణమే పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులను ఎంపిక సక్రమంగా జరపాలని ఆయన కోరారు. వారితోపాటు బీజేపీ మండల కార్యదర్శి పెదమాం ప్రసాద్,బూతు అధ్యక్షులు అలకుంట్ల మహేష్,సతీష్ లు ఉన్నారు.

## టీచర్ ఎం ఎల్ సి ఓటు నమోదు కార్యక్రమం.




**అక్టోబర్ 16 (సి కె న్యూస్) చేగుంట** :చేగుంట : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తపస్ ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని నార్సింగ్ మండల తపస్ అధ్యక్షులు తీగుళ్ల స్వామి తెలిపారు. త్వరలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ బలపరిచిన అభ్యర్థిని ఉపాధ్యాయులు గెలిపించాలని ఆయన కోరారు.
మెదక్ ,కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని తపస్ నార్సింగ్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. జిల్లా పరిషత్ నార్సింగ్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తీగుళ్ల స్వామి, భాస్కర్ రెడ్డి, పాల్గొని ఓటు నమోదు ఫారాన్ని ఉపాధ్యాయులకు అందజేశారు .వచ్చే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఓటరు జాబితాలో ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి.

- భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నందు శివసేన రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన భద్రాచల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,**
తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనార్థం భద్రాచలం రావడం జరిగింది. భద్రాచలం విచ్చేసిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డికి బ్రిడ్జి సెంటర్ నందు భద్రాచల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి వెళ్లి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని,ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, రామాలయ వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి,భద్రాచలం హెూటల్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చింతరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా కంటెస్టె చీకటి కార్తీక్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసముల రాము,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కుందవరపు శ్యామ్, ఆర్ జి సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు సిద్ది గణేష్,కొత్త శ్రీనివాస్,అన్నెం రామిరెడ్డి, ముత్యాల సాయి భార్గవ్, అనిల్,భూక్యా నరసింహ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, మాజీ జెడ్పిటిసి భీమవరపు వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కంటెస్టె గాడి విజయ్, అరికెల తిరుపతిరావు,ఆకుల వెంకటరమణ,సుభాని, ఇలా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి,తుమ్మల రాణి,ఒంగోలు దేవకి, కట్ట కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకొని రండి,

# మానసిక ఒత్తిడికి గురికావద్దు.

**జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**








**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 15,** పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది చిన్న చిన్న కారణాలు,సమస్యలతో మానసిక ఒత్తిడికి గురి కావద్దని,తమకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కాన్ఫరెన్స్ ద్వారా ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు. ఇటీవల జిల్లాలో జరిగిన సంఘటనలు తనను ఎంతో బాధ పెట్టాయని, క్షణికావేశానికి లోనయ్యి తమ కుటుంబాల గురించి కూడా ఆలోచించకుండా ప్రాణాలు తీసుకోవడం చాలా బాధాకరమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. తమకు కేటాయించిన విధులను నిజాయితీతో సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తులు, వరదల సమయంలో విధులు,,మావోయిస్టుల కార్యకలాపాలను అరికట్టడం,గంజాయి అక్రమ రవాణాను నివారించడం లాంటి విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో జిల్లా పోలీసులకు మంచి పేరు ఉందని గుర్తుచేశారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ,మంచి నడవడిక తో ప్రజలకు సేవలు అందిస్తూ బాధ్యతగల పోలీస్ అధికారిగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. అనంతరం కాన్ఫరెన్స్ ద్వారా కొంతమంది తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి తెలుకున్నారు. వాటి పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామని ఎస్పీ భరోసా కల్పించారు.

## ఎమ్మెల్యే పాయం చొరవతో రోడ్డు మరమ్మతులకు శ్రీకారం...!!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 15,**బూర్గంపహాడ్ పంచాయతీ పరిధిలోని రైస్ మిల్ సెంటర్ ప్రధాన కూడలి నందు గత కొంతకాలంగా ప్రయాణికులు,స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అదిగమించేందుకై స్థానిక శాసనసభ్యులు, ప్రియతమ నాయకులు పాయం వెంకటేశ్వర్లు చొరవతో నేడు తాత్కాలికంగా మరమ్మతులు చేయించడం పట్ల, అలాగే త్వరలోనే శాశ్వత పరిష్కారం దక్కేలా క్రొత్త రోడ్ మార్గాన్ని మంజూరయ్యేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకి



ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ప్రయాణికులు మరియు స్థానిక ప్రజలు.

## మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలి.....!

- శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు.
- దిశా ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ.....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్)అక్టోబర్ 15,**ప్రతి మహిళ ఆత్మగౌరవంతో జీవించాలని రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం తీసుకొస్తున్న పథకాలను అందిపుచ్చుకోవాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు కోరారు. మల్లవరం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ చైర్మన్ బివి రాజు జాతీయ ఉపాధ్యక్షురాలు కళ్యాణి ల ఆదేశానుసారం అనేక బహుమక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పట్టణంలో ఒంటరి మహిళలు వెనుకబడిన మహిళలకు కావలసిన ఇంద్ర మహిళలు పెన్షన్లు దిశా కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరు చేపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ దిశా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక బహుమక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ప్రతి సంవత్సరం దసరాకి బతుకమ్మ ఉత్సవ నిర్వహించి పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో దిశా ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమం నిర్వహించేందుకు జాతీయ చైర్మన్ బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి ఇలా నేతృత్వంలో సిద్ధమవుతున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షురాలు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గంలో మరో డయాలసిస్ కేంద్రం.

- పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే.
- ఫలించిన కూనంనేని కృషి, డయాలసిస్ రోగులకు తీరనున్న కష్టాలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్)అక్టోబర్ 15,**కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రితో పాటు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సిద్ధమైంది. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న పది మిషన్లు అందుబాటులో ఉండగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో రోగులు అత్యవసర డయాలసిస్ రోగులు ఇల్లందు, భద్రాచలం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళుతూ ఆర్థికంగా ఇబ్బందులు గురి అవుతుండటంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి పెద్దమొత్తంలో నష్టపోతున్నారు. రోగుల ఇబ్బందులకు గురి అవుతుండటం తో ఛలించిన స్థానిక కూనంనేని సాంబశివరావు ప్రభుత్వంపై బత్తిడి తెచ్చి పాల్వంచ కు డియాలసిస్ కేంద్రాన్ని సాధించి పెట్టారు. రూ.40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని బుధవారం కూనంనేని ప్రారంభించనున్నారు. నియోజకవర్గంలో రెండు డయాలసిస్ కేంద్రాలు అందుబాటులోకి రావడంతో రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## అమ్మవారిని పూజల్లో పాల్గొన్న టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), అక్టోబర్ 15,** కొత్తగూడెం మున్సిపాలిటీ 18వార్డు మేదరబస్తి, పాతకొత్తగూడెం లలో దసరా నవరాత్రుల సందర్భంగా పూజలు అందుకున్న అమ్మవారిని నిర్వాహకుల ఆహ్వానం మేరకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దర్శించుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు నాగా సీతారాములుని శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుర్గరాశి సమ్మయ్య, బాలప్రసాద్, మాధవ్, స్థానిక ప్రముఖులు పురుషోత్తం, సాయిబాబా, యువజన కాంగ్రెస్ నాయకులు సతీష్, వాణి రెడ్డి, దూడల బుచ్చయ్య, కమిటీ నిర్వాహకులు , స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువును ఢీకోని వ్యక్తి మృతి



**అక్టోబర్ 16 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట: పోసానిపల్లి గ్రామానికి చెందిన అబ్రమైన నాగులు తండ్రి మల్లయ్య వయసు 56 సంవత్సరాలు కులము ముదిరాజ్ వృత్తి వ్యవసాయం వారి అన్నయొక్క కుమారుడు, అయిన అబ్రమైన మల్లేశం, ప్యాషన్ ప్రో బైక్ నెంబర్ %ఖా%368428 గలదానిపై శివాయపల్లికి వారి బంధువు యొక్క అంత్యక్రియలకు, 14.10.2024 నాడు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు బోనాల గ్రామ శివారులోని ఎదురుగడ్డ సమీపంలో రాత్రి 07:00 గంటల సమయంలో అడ్డువచ్చిన బర్రెకు మల్లేశం బైకు అతివేగంగా ఆజాగ్రత్తగా నడిపి డీ కోటడంతో బైక్ వెనకాల ఉన్న అబ్రమైన నాగులు తలకు వెనుక భాగంలో బలమైన గాయాలు అయి చనిపోయినాడు, అతని భార్య యాదవ్వ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సాదినేని శ్రీనివాసరావు



**వేములపల్లి సికే న్యూస్ అక్టోబర్ 15 :** వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వాలను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుంది అని గత 10లో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి దీనికి నిదర్శమని బిజెపి మూల సిద్ధాంతమే చిట్టచివరి పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ అయ్యే అత్యుదయ సిద్ధాంతం అని ఈ దేశానికి మూలాధారమైన సనాతన ధర్మ రక్షణకు బిజెపి కాబట్టి అయోధ్య లో రామ మందిరం ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసుకునేల చేసింది అన,ప్రతి కేంద్ర ప్రభుత్వ పథకం లోను మధ్యతరగతి పేదలకు పెద్దపీట వేసిన విషయం ప్రజలందరికీ స్పష్టంగా పదేళ్లలో అర్థం అవుతుందని దేశ అభివృద్ధి కోసం పాటుపడే భారతీయ జనతా పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని కార్యకర్తలు అందరూ కూడా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, మండల పార్టీ కార్యదర్శి పెదమాం ప్రసాద్, నరేష్,బూత్ అధ్యక్షులు ఆలకుంట్ల మహేష్,ఈట మహేష్,మాజీ వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు దుండిగల ప్రశాంత్, సతీష్,చరణ్ మహేష్,మధు, తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి

భద్రాద్రి సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా పిలుపు.



**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం (రాజేష్) అక్టోబర్ 15,** సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలను ఘనంగా వాడ వాడల నిర్వహించాలని దీనికి నియోజకవర్గ వ్యాప్తంగా మండల కార్యదర్శిలు, జిల్లా కమిటీ సభ్యులు, కార్యదర్శులు పనిచేయాలని. పార్టీ, బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా పిలుపు ఇచ్చారు.

మంగళవారం నాడు మణుగూరు వేణు రెస్టారెంట్ ఫంక్షన్ హాల్లో సరెడ్డి పుల్లారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎస్.కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా తమ హక్కుల కోసం పోరాటం కొనసాగించే ఉద్యమకారులు ప్రొఫెసర్లు మేధావులపై కక్షపూరితంగా కేసులు బనాయిస్తూ జైళ్ళ పాలు చేస్తున్నారని కావాలని ఉద్దేశపూర్వకంగా ఉద్యమకారులను అణిచివేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని వారు ఆరోపించారు. తమ హక్కుల సాధన కోసం పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగించే వామపక్ష ప్రజాస్వామ్య, వాదులపై దాడులు చేయడం సరైన విధానం కాదని దీని మానుకోవాలని హితవు పలికారు. అధికార ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం వారు హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని అనేక పేద ప్రజలు పీడిత వర్గాల కొరకు అనేకమంది తమ ప్రాణాలు త్యాగం చేశారని వారిని స్మరించుకుంటూ రేపు జరగబోయే డిసెంబర్ 26న జరిగే పార్టీ 100 పుట్టినరోజు ఘనంగా నిర్వహించాలని, దీనికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని, కార్యక్రమం విజయవంతం సహకరించాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం పార్టీ అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహించామని, అనేకమంది నాయకులు త్యాగాలు చేశారని, వారిని పోరాట స్ఫూర్తితో రేపు జరగబోయే పార్టీ 100 శత దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా అందరూ శ్రమించాలని వారు పిలుపునిచ్చారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధిలో సిపిఐ పాత్ర మరువలేనిదని , గల్లి నుంచి ఢిల్లీ వరకు అనేక పదవులు కొనసాగామని, ఎమ్మెల్యే ,ఎంపీలు జడ్పిటిసి లు ఎంపీపీలు, వైస్ చైర్మన్, జెడ్పిటిసి లు ఇలా అనేక పదవులు సిపిఐ నాయకులు కొనసాగారని, పినపాక నియోజకవర్గ అభివృద్ధిలో గ్రామ గ్రామాన సిపిఐ పాత్ర మరువలేనిదని, దీనిని ప్రజలు గమనించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకన్న, రేసుఎల్లయ్య ,మున్నా లక్ష్మీకుమారి, సింగరేణి కాలేజ్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ , ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ,మండల కార్యదర్శి జంగంమోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి లు అనంత నేనీ సురేష్ ,పద్మనాభ రాజు, వంగర సతీష్, అలవాల సీతారామరెడ్డి, వాగబోయిన రమేష్, గడ్డం మనోరచారి , వేల్పుల మల్లికార్జున్ ,పత్తిపాటి నాగేశ్వరావు, సొందే కుటుంబరావు, పేరాల శ్రీనివాస్ ఎస్ కే సర్వర్, మంగి వీరయ్య, కామిశెట్టి రామారావు, దుబ్బాక నిర్మల, బోలగాని సమ్మక్క, సుజాత, ప్రమీల, సుబ్బారెడ్డి, కామిశెట్టి రామారావు , గడ్డం వెంకటేశ్వర్లు, పాయంలక్ష్మయ్య, తోట రమేష్ కొత్తపల్లిసీతారాములు ,జక్కుల రాజబాబు, ఆదర్ల సురేందర్, వజ్జ వెంకటేశ్వర్లు, బాడిశ సతీష్, ఉమర్ తదితరులు హాజరైనారు

## క్రీడా ప్రాణాలలో అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలి: కొత్వాల

క్రీడా శాఖా చైర్మన్ శివసేనా రెడ్డిని సన్మానించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,**
క్రీడా ప్రాంగణాల్లో అన్నీ విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు క్రీడా శాఖా చైర్మన్ ను కోరారు. తెలంగాణా రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటి చైర్మన్ కె.శివసేనారెడ్డి కొత్తగూడెం నియోజకవర్గం పర్యటన సందర్భంగా సిఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీలో చైర్మన్, అధికారులతో పాటు కొత్వాల పాల్గొన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీ వద్ద గల క్రీడా ప్రాంగణంను క్రీడా చైర్మన్ సందర్శించారు. టెన్నిస్ కోర్టును, ఆర్చరీ కోర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచలో స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం, వాకింగ్ ట్రాక్, 400 మీటర్ రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని అన్నారు. యువతను క్రీడల వైపు మళ్ళించేలా ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం. పరంధామరెడ్డి, వై. వెంకటేశ్వర్లు, భోగాల శ్రీనివాస్ రెడ్డి,జి. యుగందర్ రెడ్డి, చీకటి కార్తీక్, కబీర్, అన్నం వెంకటేశ్వర్లు, కె. మహిధర్, కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి నూతన భవనంను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి



**సి కె న్యూస్, బూర్గం పహాడ్ (సౌకత్) అక్టోబర్ 15,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తాళ్లగుమ్మూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్ వాడి భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం అక్కడ జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## జూలూరుపాడు మండలంలో చిరుత కలకలం ఆందోళనలో రైతన్నలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), అక్టోబర్ 15,** ఓ చిరుతపులి కలకలం సృష్టిస్తోంది. జూలురుపాడు మండల పరిధిలోని సూరారం గ్రామ శివారులో చిరుత సంచారం చేస్తోందని రైతులు తెలిపారు. ఓ రైతు మిర్చి పంట వద్ద కుక్కను కాపలా ఉంచగా ఆ కుక్కపై చిరుత దాడి చేసి చంపి కుక్కను సమీప అడవుల్లోకి లాక్కెల్లింది.

చిరుత సంచారాన్ని రైతులు అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్ఆర్వో ప్రసాద రావు తన సిబ్బందితో చిరుత సంచరిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించి చిరుత పాద ముద్రలను గుర్తించారు. చిరుత సంచారం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జూలురుపాడు మండలం తో పాటు ఏన్కూర్, తల్లాడ మండల ప్రాంత ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు, చిరుత జాడ కనిపిస్తే తక్షణమే సమాచారం అందించాని తెలిపారు. రాత్రి సమయాల్లో పొలాలకు వెళ్లే రైతులు కర్రలు తప్పనిసరిగా తీసుకెళ్లాలని, గుంపులు గుంపులుగా ఉండాలని అధికారులు సూచించారు.

## పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన టిఎన్టియూసి, మిత్రపక్షాలు



**సి కె న్యూస్, బూర్గంపహాడ్, (సౌకత్) అక్టోబర్ 15,** పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల నిమిత్తం బూర్గంపాడు మండలం సారపాక, తాళ్ల గొమ్మూరు పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కొరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటికి విన్నవించి మిత్రపక్ష నాయకులు మాట్లాడుతూ.. సారపాక పారిశ్రామిక ప్రాంతం కావడం వలన ఐటీసీ కర్మాగారంలో ఉపాధి పొందే అనేక మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపయోగదాయకమైన అన్ని సదుపాయాలతో కూడిన ఈఎస్ఐ ఆసుపత్రి, అంబులెన్స్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి, మిత్రపక్షాల అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు,బూర్గంపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తల్లాడ లో ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరైన సత్తుపల్లి శాసనసభ్యురాలు రాగమయి దయానంద్




**తల్లాడ, అక్టోబర్ 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** గొల్లగూడెం రోడ్ లో నూతన శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం, తల్లాడ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు..

## అరూరు గ్రామంలో ఘనంగా అమ్మవారి ఊరేగింపు జాతర ఉత్సవాలు.

విగ్రహ దాతకు ఘనంగా సన్మానం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 15.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఆరూరు గ్రామంలో.
శ్రీ శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ అరూర్ ఆధ్వర్యంలో దేవి శరన్న నవరాత్రులు భాగంగా అమ్మవారి చీర వేలంపాటలు నిర్వహించినరు 66,000 రూపాయలకు ముక్కామల వెంకటేష్ గారు దక్కించుకున్నారు నగదు రూపాయల దండను 26వేల రూపాయలకు ఆకుల సంతోష్ గారు దక్కించుకున్నారు అదేవిధంగా ఆభరణాలను ఆవుల సత్యనారాయణ గారు 11వేల రూపాయలకు దక్కించుకున్నారు విగ్రహ దాత జక్కుల నరసింహ యాదవ్ గారు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## పశువును ఢీకొని బైక్ పై ఉన్న వ్యక్తి మృతి




**అక్టోబర్ 15 చేగుంట (తెలంగాణ పత్రిక)** చేగుంట: పోసనపల్లి గ్రామానికి చెందిన అబ్రమైన నాగులు వయస్సు (56) రాత్రి వెళ బైక్ పై వస్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న పశువును ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన చేగుంట మండల పరిధిలోని బోనాల గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది, చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకరం,, దౌల్తాబాద్ మండలం పోసన్న పల్లి గ్రామానికి చెందిన ఆబ్రమైన నాగులు తన సమీపమైన బంధువు, మృతి చెందగ అంతక్రియలకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో,,అన్న కుమారుడు అబ్రమైన మల్లేశంతో కలిసి తిరిగి వస్తున్న క్రమంలో బోనాల గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న పశువును కొట్టడంతో బైక్ వెనుకల కూర్చున నాగులు కిందపడి తలకు త్రీవ గాయమై మృతి చెందాడు మృతుని భార్య యాదవ్వ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు,

## భద్రాచలం గ్రంథాలయంలో ఘనంగా "మాజీ రాష్ట్రపతి ఏ పీ జే "అబ్దుల్ కలాం జయంతి".



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,** ఏ పీ జే అబ్దుల్ కలాం 93 వ జయంతిని పురస్కరించు కొని, లైబ్రరియన్ జానీ సమక్షంలో కలాం చిత్రపటానికి, పూలమాల వేసి, ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా లైబ్రరియన్ మాట్లాడుతూ "కలలు కనండి వాటి సాకారం దిశగా ప్రయత్నం చేయండి" అన్నా కలం మాటలను గుర్తు చేసుకుంటూ, ఒక సామాన్య కుటుంబంలో జన్మించి "శాస్త్ర వేత్తగా, రాష్ట్రపతి గా దేశానికి ఎనలేని సేవలు అందించిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని, "పేపర్ బాయ్ నుంచి రాష్ట్రపతి" స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలామని 'మిస్సైల్ మ్యాన్'గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప ప్రజ్ఞాశాలని,ఆయన గొప్పతనని తెలియజేశారు. అదే విధంగా " ప్రపంచ విద్యార్థుల దినోత్సవం" సందర్భంగా, గ్రంథాలయం లోని విద్యార్థులు, యువకులు పరస్పర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గా స్వీట్స్ అధినేత బీర్రు సుధాకర్ రావు, వెంకట్ ఉలవల, గ్రంథాలయ విద్యార్థులు మరియు యువకులు గ్రంథాలయ పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.

## బహుజన సేవాసమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

- వ్యవస్థాపకులు బాలకృష్ణ చేతుల మీదుగా అందజేత



**తల్లాడ, అక్టోబర్ 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి తల్లాడలోని మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. వీటిని వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లాడ మండలంలో తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చలికాలం నేపథ్యంలో వారికి దుప్పట్లు పంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కే. కోటేశ్వరరావు, బోనాసి శ్రీనివాసరావు, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గంలో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

● అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం ఎమ్మెల్యే పాయం

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం (రాజేష్) అక్టోబర్ 15,** బాలికల ఆశ్రమ పాఠశాల భవనా నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే శ్రీపాయం వెంకటేశ్వర్లు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లతో భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయంకి మణుగూరు హనుమాన్ టెంపుల్ నుండి భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లోని బాలికల ఆశ్రమ పాఠశాల నూతన భవనా నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు







## ఎటపాక సచివాలయానికి రెండు లక్షల రూపాయల ఖరీదైన ట్రక్ జమాల్ ఖాన్ అందజేత.



**సి కె న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్), అక్టోబర్ 15,** ఎటపాక సచివాలయానికి రెండు లక్షల రూపాయల విలువ చేసే ట్రక్కు ను జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ మంగళవారం సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఇటీవల సచివాలయ పరిసర ప్రాంతాల్లో ట్రాక్టర్కు ట్రక్కు లేని కారణంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం ఇబ్బందిగా ఉందని తమ సచివాలయానికి ఒక ట్రక్కును అందజేయాలని గతంలో ఏటపాక పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు జమాల్ ఖాన్ను కోరగా తాను ట్రక్కును కొనుగోలు చేసి సచివాలయం వారికి అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరి శుభ్రతను పాటిస్తూ పరిసరాలను ఆరోగ్యవంతంగా ఉండేలా చూసుకోవాలని కేవలం ప్రభుత్వ అధికారులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా సహకరిస్తూ స్వచ్ఛ భారత్ అనే మంచి కార్యక్రమానికి తన వంతు సహాయంగా ఈ ట్రక్కును అందజేయడం జరిగిందని అందరి ఆరోగ్యమే మనందరి కర్తవ్యమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కారా వెంకటేశ్వర్లు, సచివాలయ ఈవో పద్మావతి, జెకె సిటీ సభ్యులు జావేద్, జహెూర్, రాచూరి చంద్రశేఖర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో కొత్త గనుల ఏర్పాటు ఉన్నగనులకు విస్తరణ అనుమతులు మంజూరు చేయాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,**
మణుగూరు వరద ముంపు నివారణ చర్యలు చేపట్టడం బాధితులకు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి
ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి వినతిపత్రం అందజేత
కృతజ్ఞత భావంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికుల ఆత్మీయ సత్కారం
మణుగూరులో కొత్త గనుల ఏర్పాటు ఉన్నగనులకు విస్తరణ అనుమతులు మరియు మణుగూరు వరద ముంపు నివారణ చర్యలు చేపట్టడం బాధితులకు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి మంగళవారం సాయంత్రం వినతి పత్రం అందజేసినట్లు ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంత్రాల తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మణుగూరు ఏరియాలో ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ కొనసాగుతున్న ఓసి గనులు మూత పడ నున్నాయని. కొత్త గనులు ప్రారంభం కాకపోతే మణుగూరు ఏరియా మనుగడ ప్రశ్నార్థకం అయ్యే అవకాశం ఉందని,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మణుగూరులో కొత్త గనుల ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలని ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలి. అన్ని గనులు సింగరేణి ఆధ్వర్యంలోనే నడిపించాలని.ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, అదేవిధంగా భారీ వర్షాలు కురిస్తే చాలు మణుగూరు పట్టణాన్ని వరద మంపు ముంచెత్తుతోంది ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేకమంది నిరాశయులయ్యారని రాష్ట్ర ప్రభుత్వం మణుగూరు కు పటిష్టమైన వరద ముంపు నివారణ చర్యలు చేపట్టాలి.నిరాశ్రయులకు, బాధితులకు, అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలి. పదవీ విరమణ చేసి మణుగూరులో స్థిరపడాలి ఇంటి నిర్మాణం చేపట్టాలి అనుకునే సింగరేణి కార్మికులకు ఐదు సెంట్ల భూమి కొనుగోలుకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. ఉన్న నిర్మాణాలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.మణుగూరులో ట్రాఫిక్ నియంత్రణ చర్యలో భాగంగా ఆటోనగర్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమి కేటాయించాలి అభివృద్ధి పనులు చేపట్టాలి, సింగరేణి భూ నిర్వాసిత కొత్త కొండాపురం కొత్త కొమ్ముగూడెం గిరిజన గ్రామాలకు స్మశాన వాటికకు భూమి కేటాయించాలి సౌకర్యాలు కల్పించాలి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి,సింగరేణి భూ నిర్వాసితులకు, ప్రభావిత గ్రామాల యువతకు, సింగరేణి డిపెండెంట్ లకు, స్థానికులకు సింగరేణి ఓబి కంపెనీలలో, సెక్యూరిటీ మరియు ఇతర సివిల్ కాంటాక్ట్ పనులలో ఉపాధి అవకాశాలు కల్పించాలి. కార్యక్రమంలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి అందించిన సందర్భంగా కృతజ్ఞతా భావంగా పూల మొక్కను, బుద్ధుని చిత్రపట జ్ఞాపికతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పివి కాలనీ కమ్యూనిటీ హాల్ లో కాంట్రాక్ట్ కార్మికులు ఘనంగా సత్కరించారు. ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ సూపర్వైజర్లు కార్మికులు ఎం హాథిరామ్, రమేష్,డి అనూష, అలివేలి, మేరీ, లక్ష్మి, నిర్మల, సుశీల, ఉపేంద్ర శ్రీరాములు,రామకృష్ణ,శ్రీనివాస్,, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వి ఫై న్యూస్ చానల్స్ వెంకన్న కు పితృవియోగం.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్. 15.**
ఆత్మకూరు మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో V5 న్యూస్ ఛానల్ సీఈఓ కడకంచి వెంకన్న గారి తండ్రి, పోతిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ కండకంచి మల్లయ్య గారు అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య వారు మల్లయ్య గారి మృతదేహానికి పూలమాల సమర్పించి నివాళు లర్పించారు..

## మణుగూరులో కొత్త గనుల ఏర్పాటు ఉన్నగనులకు విస్తరణ అనుమతులు మంజూరు చేయాలి.



● మణుగూరు వరద ముంపు నివారణ చర్యలు చేపట్టడం బాధితులకు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి
● ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి వినతిపత్రం అందజేత

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం (రాజేష్) అక్టోబర్ 15,** మణుగూరు ఏరియాలో కొత్త గనుల ఏర్పాటు ఉన్నగనులకు విస్తరణ అనుమతులు మణుగూరు వరద ముంపు నివారణ చర్యలు చేపట్టడం బాధితులకు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ.. ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి మంగళవారం సాయంత్రం వినతి పత్రం అందజేసినట్లు ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంత్రాల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మణుగూరు ఏరియాలో ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ కొనసాగుతున్న ఓసి గనులు మూత పడ నున్నాయని, కొత్త గనులు ప్రారంభం కాకపోతే మణుగూరు ఏరియా మనుగడ ప్రశ్నార్థకం అయ్యే అవకాశం ఉందని,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మణుగూరులో కొత్త గనుల ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలని ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలి. అన్ని గనులు సింగరేణి ఆధ్వర్యంలోనే నడిపించాలని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, అదేవిధంగా భారీ వర్షాలు కురిస్తే చాలు మణుగూరు పట్టణాన్ని వరద మంపు ముంచెత్తుతోంది ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేకమంది నిరాశయులయ్యారని రాష్ట్ర ప్రభుత్వం మణుగూరుకు పటిష్టమైన వరద ముంపు నివారణ చర్యలు చేపట్టాలి.నిరాశ్రయులకు, బాధితులకు, అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని, పదవీ విరమణ చేసి మణుగూరులో స్థిరపడాలి ఇంటి నిర్మాణం చేపట్టాలి అనుకునే సింగరేణి కార్మికులకు ఐదు సెంట్ల భూమి కొనుగోలుకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. ఉన్న నిర్మాణాలకు ఇబ్బందులు లేకుండా చూడాలి. మణుగూరులో ట్రాఫిక్ నియంత్రణ చర్యలో భాగంగా ఆటోనగర్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమి కేటాయించాలి అభివృద్ధి పనులు చేపట్టాలి, సింగరేణి భూ నిర్వాసిత కొత్త కొండాపురం కొత్త కొమ్ముగూడెం గిరిజన గ్రామాలకు స్మశాన వాటికకు భూమి కేటాయించాలి సౌకర్యాలు కల్పించాలి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి,సింగరేణి భూ నిర్వాసితులకు, ప్రభావిత గ్రామాల యువతకు, సింగరేణి డిపెండెంట్ లకు, స్థానికులకు సింగరేణి ఓబి కంపెనీలలో, సెక్యూరిటీ ఇతర సివిల్ కాంటాక్ట్ పనులలో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం హాథిరామ్, రమేష్, డి అనూష, అలివేలి, మేరీ, లక్ష్మి, నిర్మల, సుశీల, ఉపేంద్ర శ్రీరాములు, రామకృష్ణ, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇకపై రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి.

- రోజుకు 17.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి.
- ఉత్పత్తి, ఉత్పాదకత పెంపులో ప్రతీ ఉద్యోగి కీలకమే
- గైర్హాజరీలు చేసే వాళ్లపై వేటు తప్పదు.
- నూతన ఉద్యోగులందరూ విధిగా భూ గర్భ గనుల్లో పనిచేసేలా చూడాలి.
- క్రమశిక్షణ, సమయపాలనతో ప్రతీ ఒక్కరూ కంపెనీ ఉన్నతికి కృషి చేయాలి.
- అన్ని ఏరియాలో జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 15,** ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి పాత్ర చాలా కీలకమని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కంపెనీ నిర్దేశించుకున్న ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేయాల్సిందేనని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన మంగళవారం సాయంత్రం అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల తో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఏరియాలు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో వెనకబడి ఉండటం పై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు.. ఉత్పత్తిలో వెనకబడి ఉన్న సంబంధిత ఏరియా జీఎం ల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ఏడాది నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి భారీ వర్షాల వల్ల కొంత నష్టం వాటిల్లిందని, దీన్ని అధిగమించడానికి ఇకపై రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. రానున్న 165 రోజులు ఉత్పత్తి లక్ష్య సాధనకు అతికీలకమన్నారు. రోజుకు 17.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించేలా చూడాలన్నారు. ప్రతీ రోజూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాల్సిన తరుణంలో యువ కార్మికులు విధులకు గైర్హాజరు అవుతుండటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులను సరిగా నిర్వహించక పోవడం, సమయపాలన పాటించక పోవడం, గైర్హాజరు వంటి విషయాలు తన దృష్టికి వచ్చాయని, ఇటువంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎందరో నిరీక్షిస్తున్నారని, కానీ, సింగరేణిలో ఉద్యోగ అవకాశం లభించినా డ్యూటీ సరిగా చేయకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో చాలాకాలంగా విధులకు రానివాళ్లను విధుల నుంచి తొలగించడానికి వెనకాడబోమన్నారు. గైర్హాజరీల వల్ల ఇతర ఉద్యోగులపై పనిభారం పెరుగుతోందని, అలాగే ఉత్పత్తి లక్ష్యాల పైనా ప్రభావం చూపుతోందన్నారు.

పని సంస్కృతిని మెరుగుపరిచేందుకు వీలుగా నూతన ఉద్యోగులందరినీ విధిగా ఐదేళ్ల పాటు భూగర్భ గనుల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల నిర్వహించిన ఉజ్వల సింగరేణి–ఉద్యోగుల పాత్ర అవగాహన సదస్సు లోనూ పలువురు సీనియర్ కార్మికులు ఈ విషయంపై అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపారు. ప్రతీ అధికారి కూడా క్షేత్ర స్థాయిలో ఉంటూ ఉత్పత్తి సాధనకు కృషి చేయాలన్నారు. ఇప్పటికే వర్షాల వల్ల, ఇతర కారణాలతో ఉత్పత్తి లక్ష్యాల సాధనలో 10% వెనుకబడి ఉన్నామని, దీనిని పూడ్చుకోవడంతో పాటు నెలవారి లక్ష్యాలు కూడా సాధించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దీనికోసం గనుల వారీగా ప్రణాళికలు రూపొందించుకొని అమలు జరపాలన్నారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, జి.వెంకటేశ్వరరెడ్డి, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం (మార్కెటింగ్) రవి ప్రసాద్ , కార్పొరేట్ జీఎంలు పాల్గొన్నారు.




## మణుగూరు సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారం పై పొంగులేటి దృష్టి సారించి పరిష్కార మార్గం చూపాలి

ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం (రాజేష్) అక్టోబర్ 15,** సింగరేణి ప్రాంతమైన మణుగూరు ఏరియా లో పర్యటిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏరియాలో ఉన్న సింగరేణి కార్మిక వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను పరిష్కరించే విదంగా చొరవ చూపాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి తెలియచేశారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఇచ్చిన అత్యంత ముఖ్యమైన హామీలు నెటి వరకు ఏ ఒక్కటి నెరవేరలేదని వాటి ప్రస్తావన కరువైందని తెలిపారు.2023బి2024 అర్థిక సంవత్సరానికి కార్మికులు సమిష్టి కృషి ద్వారా ఏరియా కు 2315 కోట్లు లాభాలు సాధించి పెట్టినప్పటికీ సంక్షేమం అంశంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని ఆరోపించారు. స్థానిక సింగరేణి పాఠశాలలో సి బి యస్ ఈ సిలబస్ పైలెట్ ప్రాజెక్టు గా గుర్తించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఆసుపత్రి రిఫరల్ కేంద్రంగా తయారైందని డాక్టర్స్ కొరత వేధిస్తుందని ముఖ్యంగా యువ కార్మికులు అధికంగా ఉన్న చోట పిల్లల వైద్య నిపుణులు లేకపోవడం వల్ల యువ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మణుగూరు సింగరేణి ఆవిర్భవ సమయంలో నిర్మించిన క్వార్టర్లలోనే నేటికీ కార్మికులు నివాసాలు ఉంటున్నారని ఆ క్వార్టర్ లలో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం దాపురిస్తుందేమో అని బిక్కు బిక్కు మంటూ ప్రాణాలను అరచేతులు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారని కొత్త క్వార్టర్ ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కాలనీ ఏరియాలో అంతర్గత రోడ్లు పూర్తిగా అధ్వానంగా తయారైనయని పట్టించుకునే నాథుడే కరువాయుడని ఆయన తెలిపారు. మణుగూరు సింగరేణి నుంచి భద్రాద్రి పవర్ ప్లాంట్ కు నిత్యం వందలాది లారీలు తిరగడం వల్ల ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిందని మోకాలోతు గుంటలు ఏర్పడి నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతునే ఉందని ప్రజల విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ప్రధాన రహదారి వెంబడి లైట్లు లేకపోవడం వల్ల నియోజవర్గ ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గోదావరి నుంచి వచ్చే తాగునీరు నిల్వకు సరిపడ ట్యాంకులు లేవని తెలియజేశారు..మణుగూరు ఏరియా మనుగడ సాగించాలంటే కొత్త గనులు ఏర్పాటు చేయాలని సూచించారు. కొండాపురం భూగర్భ గని ఫిట్టర్ ట్రాన్స్ ఫర్ ఆర్ధర్ ను పూర్తి స్థాయిలో రద్దు చేసి కొత్తగూడెం ఏరియా లో రిపోర్ట్ చేసిన వారిని తిరిగి మణుగూరు ఏరియా కు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# పినపాక నియోజకవర్గం లో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన.

- వందశాతం అర్హులకు మాత్రమే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు.
- నెలాఖరులోగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4500 వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.
- ప్రతి అధికారి వారంలో రెండు రోజులు గ్రామస్థాయి లో పర్యటించాలి.
- త్వరలో పినపాక నియోజకవర్గం లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,** రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం జిల్లాలోని పినపాక నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటించి బూర్గంపాడు మండలం తాళ్లగుమ్మూరు గ్రామంలో 12 లక్షల ఐటిసి నిధులతో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని మరియు 20 లక్షల ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావు పేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ తో కలసి ప్రారంభించారు. అనంతరం మణుగూరు లో గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో కోటి 80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న 15 అదనపు గదులకు శంకుస్థాపన చేశారు.

మణుగూరు పివి కాలనీలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జిల్లాలో వివిధ శాఖలలో మంజూరు అయినటువంటి వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు సీసీ రోడ్లు మరమ్మతుల పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయి అని అడిగి తెలుసుకున్నారు. మంజూరు అయిన పనులు వెంటనే త్వరిత గతిన పూర్తి చెయ్యాలి. మంజూరు కానీ పనులకోసం వెంటనే ప్రత్తి పాదనలు పంపించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ జ్యోతి పథకం వర్తిం పజేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్ళలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తిచేసి ఈ నెలాఖరులోగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3500 నుంచి 4500 వరకు పేదల్లో బహు పేదలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కమిటీలలో ఏడుగురు సభ్యులు కమిటీ మెంబర్లు గా వ్యవహరిస్తారని అన్నారు. లబ్ధిదారుల జాబితాను అతి త్వరలో యుద్ధ ప్రాతిపదిక పైన విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నీ ఈ ప్రభుత్వం కు అధికారులు ఒక కన్నైతే ప్రజా ప్రతినిధులు రెండవ కన్నని, మీ బాధ్యత మన బాధ్యత మన అందరి బాధ్యత పేదవాడినీ కూడా ఈ సమాజంలో గర్వంగా, సమానంగా బ్రతికేలా మనందరం కలిసి పని చేస్తేనే అది నెరవేర్చగలమని అన్నారు. అర్హులైన రైతు లందరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాము. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో రెండు విడుతల లో సుమారు 13,500 కోట్లు మాత్రమేరుణ మాఫీ చేసిందని, కానీ ఈ ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 26 రోజుల్లోనే సుమారు 18 వేల కోట్లు రుణమాఫీ ఇప్పటివరకు చేసామన్నారు. ఇంకా సుమారు 13,000 కోట్ల రైతు రుణమాఫీ చేయాలని మేము మా సహచర మంత్రులు ఎన్నో వేదికల పైన చెప్పాము. అధికారులు మీ ప్రాంతంలో ఉండే గ్రామాలకు వెళ్ళినప్పుడు అర్హులైన రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ ఇంకా కొద్ది కాలంలోనే 13 వేల కోట్ల రుణమాఫీ తప్పకుండా జరుగుతుందని ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం మని తెలియజేయాలన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఇంటికి ఈ ప్రభుత్వం 16,500చొప్పున పరిహారంగా ఇచ్చింది. అదేవిధంగా వరదలు వల్ల పంట నష్టం జరిగిన దానికి ఎకరానికి 10000 చొప్పున నష్టపరిహారం చెల్లించిందన్నారు. ఇంకా ఎవరికైతే నష్టపరిహారంవారి వివరాలను అధికారులు సేకరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అధికారి వారంలో రెండు రోజులు విధిగా గ్రామాల్లో పర్యటించాలని, గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డైలాసిస్ యూనిట్లను పెంచాలని, డయాలసిస్ రోగులు నియోజకవర్గం లోనే సేవలు అందించాలని . నియోజకవర్గం దాటి డయాలసిస్ సేవల కోసం ఏ ఒక్కరు వేరే చోటకి వెళ్ళకూడదు అని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు . పినపాక నియోజకవర్గం లో రాబోయే రోజుల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేస్తామన్నారు. పినపాక నియోజకవర్గం లో అసంపూర్తిగా మరియు మరమ్మతులకు గురై నటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను, పులుసు బొంత ప్రాజెక్టును కూడా ఈ ప్రభుత్వం త్వరత గతిన పూర్తి చేసి సుమారు 14 వందల ఎకరాల గిరిజనుల సాగు భూమికి నీరు అందిస్తామని అన్నారు. ప్రభుత్వాధికారులందరూ కచ్చితంగా పనిచేయాలని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు అందజేసే విధంగా కృషి చేయాలని మంత్రి అన్నారు.

అనంతరం గుండాల మండలం కాంచనపల్లి బాలికల క్రీడా పాఠశాలకు మరియు కిన్నరసాని బాలుర క్రీడా పాఠశాల కు 10 లక్షల విలువగల నాలుగు అర్చరీ కిట్ లను పంపిణి చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ పిఓ రాహుల్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు జిల్లా లోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంతులమ్మగా గృహిణి...!



- భద్రాచలంకు చెందిన మహిళకు జాబ్
- డీఎస్సీలో ప్రతిభ చాటిన నాగమణి

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,** ఓ గృహిణి పంతులమ్మగా మారింది. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని రుజువు చేసింది. డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో ఏకంగా జిల్లా 17వ ర్యాంకునే కైవసం చేసుకుంది. అద్వితీయమైన ప్రతిభతో భద్రాచలంకు చెందిన ఈ మహిళ రికార్డ్ స్థాయిలో మార్కులు పొందింది. ఇంకేముంది ఓ ఇంటి గృహిణి పంతులమ్మగా రంగ ప్రవేశం చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

భద్రాచలం పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన సమీపంలో నివాసం ఉంటున్న జెట్టి నాగమణి ఈ ఏడాది నిర్వహించిన డీఎస్సీ ఉపాధ్యాయ ఎంపిక పరీక్ష ఫలితాల్లో తనదైన శైలిలో రాణించి టీచర్ ఉద్యోగానికి ఎంపికైంది. డీఎస్సీ 2024 డిస్టిక్ 17వ ర్యాంకును కైవసం చేసుకోవడం గమనార్హం. మంగళవారం నిర్వహించిన కౌన్సిలింగ్ లో... దుమ్ముగూడెం మండలం శ్రీనగర్ కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో ఎస్జీటీ టీచర్ గా పోస్టింగ్ వచ్చింది. చర్ల మండలం గుంపెనగుడం గ్రామానికి చెందిన నాగమణి కి చిన్నప్పుడే వివాహం కావడంతో భద్రాచలంలో స్థిర నివాసం ఉంది. తన కుమారుడు సి డాట్ లో సైంటిస్టుగా పనిచేస్తుండగా, కుమార్తె ఉన్నత ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతోంది తన భర్త సహాయంతో... వివాహం జరిగిన తర్వాత కూడా విద్యను కంటిన్యూ చేశానని ఈ సందర్భంగా నాగమణి పేర్కొంది. 2012, 2017 డిఎస్సి లో కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగాన్ని కోల్పోయానని ఈసారి ప్రణాళిక బద్ధంగా చదివి సాధించానని ఆనందోత్సవాల మధ్య వెల్లడించింది. గృహిణి పంతులమ్మగా మారటం పై నాగమణి ని పలువురు ప్రశంసిస్తున్నారు

# వర్షాలతో ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేశాం.

- అంటురోగాలు రాకుండా చర్యలు.
- కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి సీకే న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని, అందరూ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో కురుస్తున్న వర్షాలకు ప్రత్యామ్నాయంగా చేసిన ఏర్పాట్లు గురించి మంగళవారం కమిషనర్ ఎన్.మౌర్య విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రానున్న మూడు రోజులు తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మురుగునీటి కాలువలు పొంగి పొర్లకుండా ఎక్కడిక్కడ చెత్త తొలగిస్తున్నామని అన్నారు. డ్రైనేజీ, కాలువలు పొంగినా, వర్షాల వలన ఎటువంటి ఇబ్బందులు ఉన్న హెల్ప్ లైన్ 0877 2256766 కి ఫిర్యాదు చేయచ్చునని అన్నారు. వర్షపు నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని అన్నారు. ఎక్కడైనా కాలనీల్లో , ఇండ్లలో నీరు ఎక్కువగా చేరితే పంపింగ్ చేయడానికి మోటార్లతో సిద్ధంగా ఉన్నామని అన్నారు. మ్యాన్ హోల్స్ ఉన్న దగ్గర తగు జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. ప్రజలకు అంటురోగాలు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టిన వెంటనే బ్లీచింగ్ చేస్తామని అన్నారు. త్రాగునీటి శుభ్రత విషయంలో చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్, నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నామని అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న వారు తమకు సమాచారం అందిస్తే పునరావాస కేంద్రాలకు తరలిస్తామని అన్నారు. చెట్లు పడిపోయే స్థితిలో ఉన్నా తమకు సమాచారం అందించాలని అన్నారు. కాలువలు, డ్రైనేజ్ లపై అక్రమ నిర్మాణాలు చేయడం వల్లే ఎక్కువగా నీరు రోడ్లపైకి వస్తున్నాయని అన్నారు. ఇటువంటి నిర్మాణాల తొలగింపుకు చర్యలు చేపడతామని అన్నారు. నీరు ఎక్కడైనా ఆగినా వాటిలో దోమలు లార్వా వృద్ధి చెందకుండా చేసేందుకు ఆయిల్ బాల్స్ సిద్దం చేశామని అన్నారు. దోమలు నివారణకు అన్ని వార్డుల్లో స్ప్రేయింగ్, ఫాగింగ్ చేస్తున్నామని అన్నారు. ఎటువంటి కఠిన పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సాయం అందించేందుకు 30 మంది తో కూడిన ఎన్ డి.ఆర్.ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉన్నారని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమకు సమాచారం ఇస్తే వెంటనే వచ్చి సాయం అందిస్తామని చెప్పారు.



# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



**సీకే న్యూస్ యాదగిరిగుట్ట (మధు )అక్టోబర్ 15** రాజాపేట, గాలికుంటు వ్యాధి నివారణ టికాల కార్యక్రమం మంగళ వారం సింగారంలో పశు వైద్య సహాయ సంచాలకులు గోపిరెడ్డి ప్రారంభించారు. రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యత, వ్యాధి కి సంబంధించిని లక్షణాలు, వ్యాధి రాకుండా రైతులు పశువులకు గేదెలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పశు వైద్యాధికారి ఎం. చం ద్రా రెడ్డి. పశు వైద్య సహాయకులు, జి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం మండలంలో పులి అడుగులు గుర్తింపు.




**సి కె న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 15,** కూనవరం మండలంలో అటవీ శాఖ రేంజ్ పరిధిలో ఏడ్రాళ్లపల్లి పంచాయతీ తాటిలంక గ్రామంలో సోమవారం మధ్యాహ్నం పెద్దపులి పాదముద్రలను గ్రామస్తులు గుర్తించడం జరిగింది తదుపరి అటవీ శాఖకు సమాచారము ఇవ్వడంతో అవి పులి పాద ముద్రనే అని నిర్ధారించడం జరిగింది తదుపరి మంగళవారం మధ్యాహ్నం కూనవరం మండలం దుగుట్ట ప్రాంతంలో పులి పాద ముద్రలు గ్రామస్తులు గుర్తించడం జరిగింది, అటవీ శాఖకు సమాచారం ఇవ్వడంతో ఇది కూడా పెద్దపులి పాద ముద్రలేని నిర్ధారించడం జరిగింది, తాటి లంకలో పులి పాదముద్రలు దూగుట్టలోని పులి పాదముద్రలు ఒకటేనా లేదా రెండు పులుల అని అటవీశాఖ నిర్ధారించాల్సి ఉంది అడవి ప్రాంతంలో ఉన్న గ్రామాలైన బోధునూరు పాలగుడెం,

మెట్ట రామవరం, తాటిలంక రామచంద్రపురం , కన్నాపురం గ్రామాలలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అలాగే ఆ ప్రాంతాల్లో తిరిగే పశువులకు ఏమైనా అడవి జంతువులు నుండి ప్రమాదం జరిగినట్లయితే వెంటనే అటవీ శాఖ వారికి సమాచారం అందించే విధంగా ఉండాలని కోరుకుంటున్నాము,

# నిత్యం తాగు సాగు జలాల కొరకై కొనసాగుతున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రయాణం



**సీకే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 15 :** తుర్కపల్లి మండలం మల్కాపూర్ వద్ద కాల్వలను సందర్శించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు నియోజకవర్గంలో ప్రతి చెరువు నింపే దాకా విశ్రమించేదే లేదన్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటికే నలుమూలల నుండి గోదావరి జలాలు ప్రవహిస్తుండగా. మంగళవారం రోజు తుర్కపల్లి మండలం మల్కాపూర్ వద్ద. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య కాల్వలను సందర్శించారు.

ఎస్సారెస్పీ నుండి, మల్లన్నసాగర్,కొండపోచమ్మ ప్రాజెక్ట్ నుండి తుర్కపల్లి మండలం వాసాలమర్రి,మల్కాపూర్,సంగ్య తాండల మీదుగా వెంకటపూర్ గ్రామ శివారులో ఉన్న తోక చెరువు నిండి మల్లాపూర్, సైదాపూర్,మాసాయిపేట మీదుగా పలు చెరువులను నింపుతున్నారు. ఈ ఈ మేరకు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ,నిత్యం ప్రాజెక్టులను కాల్వలు,చెరువులు, సందర్శిస్తున్నారు. అధికారులతో మాట్లాడి గొలుసుకట్టు కాల్వల ద్వారా ఆలేరు నియోజకవర్గం లోని ప్రతి చెరువు నింపేందుకు కృషి చేస్తున్నారు.

# ఈ నెల 20 న జిల్లా స్థాయి స్కేటింగ్ ఎంపికలు

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** 2024-25 పాఠశాలల క్రీడాపోటీలలో భాగంగా ఉమ్మడి ఖమ్మంజిల్లా అండర్-11, అండర్-14, అండర్ -17 బాలబాలికల స్కేటింగ్ జిల్లా జట్ల ఎంపికలను 8.20-10-2024 ఆదివారం ఉదయం 9గంటల 30నిముషాలకు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించటం జరుగును అండర్-11 ఎంపికలకు ది: 01-01-2014 తరువాత పుట్టినవారు 3వ తరగతి ఆపైన చదువు చున్న బాలబాలికలు అర్హులు. అండర్-14 ఎంపికలకు 01-01-2011 తరువాత పుట్టినవారు 6వ తరగతి ఆపైన చదువు చున్న వారు అర్హులు - అండర్-17 ఎంపికలకు 01-01-2008 తరువాత పుట్టినవారు 6వ తరగతి ఆపైన చదువు చున్నవారు అర్హులు - ఎంపికలలో పాల్గొనేవారు ఒక సెట్ ఆధార్ కార్డ్ మరియు ఫొటోతో కూడిన ప్రస్తుత స్టడీ సర్టిఫికేట్లు మరియు ఓరిజినల్ సర్టిఫికేట్లు వెంట తెచ్చు కొనవలెను. ఇంటర్ చదువుచున్న విద్యార్థినీ, విద్యార్థులు ఆధార్, స్టడీ సర్టిఫికేట్స్ తో పాటుగా ఓరిజినల్ మరియు జిరాక్స్ 10 వ తరగతి %జ్ఞూఖుంం% సర్టిఫికేట్ తప్పకుండా వెంట తెచ్చుకోవలెను . %జదీూజు% లో చదువుచున్నవారు ఈ విద్యా సంవత్సరంలో ఏ రకమైన %జదీూజు% ఆటలలో పాల్గొనలేదనే డిక్లరేషన్ సర్టిఫికేట్ సమర్పించ వలసి యుంటుంది . ఎంపికలలో పాల్గొనదలచినవారు పైన తెలిపిన సర్టిఫికేట్ ను జిలా %వా+ఖీ% కార్యాలయంలో ది: 18.10.2024 సాయంత్రం 5 గంఎలలోపు 'సమర్పించి తన పేరును నమోదు చేసుకొనగలరు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## కర్ణాటక సీఎం మార్పు తప్పదా...

కర్ణాటక రాజకీయాలు కూడా నాటకాలను మరిపిస్తుంటాయి. పార్టీలు ఏవైనా ముఖ్యమంత్రి పాత్రలు మారుతుంటాయి. గత రాజకీయ చరిత్ర పరిశీలిస్తే గత నాలుగు దశాబ్దాల్లో రెండేళ్లు తక్కువగా ప్రతి కొత్త ప్రభుత్వం అలజడులతోనే బాధ్యతలు స్వీకరించడం పరిపాటి. అవినీతి ఆరోపణలు, రాజకీయ అస్థిరత, నాయకత్వానికి సవాళ్లు, తదితర అంశాలు అస్తవ్యస్థ పాలనకు దారి తీస్తున్నాయి. ఓటర్ల నుంచి స్పష్టమైన తీర్పును సాధించినప్పటికీ సిద్దరామయ్య 16 నెలల ప్రభుత్వం అనేక విధాలైన సవాళ్లు, ఒడిదుడుకులకు గురవుతోంది. 1980 అప్పటి రామకృష్ణ హెగ్డే ప్రభుత్వానికీ ఇదే గడ్డు పరిస్థితి ఎదురైంది. ఆ తరువాత 1989 94 మధ్య ఐదేళ్లలో ముగ్గురు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు మారారు. ఇది జనతాదళ్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి దారి చూపించింది. మళ్లీ 199499 మధ్యకాలంలో చీలికలు తలెత్తాయి. తరువాత ఎస్ఎం క్రిష్ణ సారథ్యంలో 1999 నుంచి 2004 వరకు కాంగ్రెస్ పాలనా కాలంలో కన్నడ కంఠీరవగా పేరొందిన నటుడు రాజ్‌కుమార్‌ను గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ కిడ్నాప్ చేయడం ప్రభుత్వానికి అప్రదిష్ట తెచ్చిపెట్టింది. ఆ తరువాత బిజెపి సంకీర్ణ ప్రభుత్వం 2004 నుంచి 2008 వరకు పగ్గాలు చేపట్టినా అస్థిరతకు గురై ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. 2008 నుంచి 2013 వరకు ఇండిపెండెంట్ల మద్దతుతో మనుగడ సాగించింది. 2013 నుంచి 2018 వరకు సిద్దరామయ్య నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మరో ఐదేళ్లు సంకీర్ణ ప్రభుత్వంతో ముగ్గురు ముఖ్యమంత్రులు పీఠమెక్కవలసి వచ్చింది. 2018 నుంచి 2023 వరకు మార్పులు కొనసాగాయి. ఇప్పుడు అదే చరిత్ర మళ్లీ తిరిగి రాయవలసిన సంకేతాలు కనిపిస్తున్నాయి. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూమి కేటాయింపు కుంభకోణంలో ముఖ్యమంత్రి సిద్ద రామయ్య కూరుకుపోవడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టాలు ఎదురవుతున్నాయి. ముద్దాయిగా ప్రభుత్వం ప్రజల ముందు తలవంచాల్సి వస్తోంది. రాష్ట్ర నాయకత్వ మార్పు విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకోడానికి కొంత సమయం పడుతుందని పార్టీలోని కొందరు చెబుతున్నారు. ఈలోగా అనేక ఊహాగానాలు పుట్టుకొస్తున్నాయి. ఈ సమయంలో ప్రతిపక్షాల ఒత్తిడికి తలొగ్గిందన్న అభిప్రాయం రాకూడదని కాంగ్రెస్ అధిష్ఠానం సష్టమైన విధానంతో ఉంటోంది. సుస్థిర ప్రభుత్వం అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రయత్నిస్తోంది. అయినా ప్రభుత్వాన్ని కలవరపెడుతున్న అంతర్గత సవాళ్లను ముందు పరిష్కరించడం తక్షణ కర్తవ్యం. ప్రస్తుత ముఖ్యమంత్రి గౌరవప్రదంగా తప్పుకోవడం మొదట జరగాలి. రెండవ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సిద్దరామయ్య ఇదివరకటి నాయకుల కన్నా కాంగ్రెస్ రాజకీయాల్లో తన ప్రత్యేక శైలిని కనబరిచారు. ఆయన వెనుకబడిన వర్గాల్లో అహింద (కన్నడ మైనార్టీ వర్గాలకు, వెనుకబడిన తరగతులకు, దళితులకు సంకేతం) నాయకుడు. రాజకీయంగా బడుగు వర్గాలనన్నిటినీ ఒకే తాటిపైకి తీసుకురాగల సమర్థుడు. అందుకనే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఆయనపై కచ్చితమైన అంచనా వేసింది. ఇవే అంశాలు మళ్లీ ఆయన 2023లో ముఖ్యమంత్రిగా రావడానికి దోహదం చేశాయి. అయితే గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న రాజకీయ పరిణామాలు సిద్దరామయ్య ఉనికికి దెబ్బతీశాయి. కాంగ్రెస్ అధిష్ఠానం ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అత్యంత జాగ్రత్తగా వ్యూహాన్ని అమలు చేయడం అవసరం. డిప్యూటీ సిఎం డికె శివకుమార్ రేసులో లేకుండా అసలైన వారసుడుగా తనకు తాను భావించుకుంటున్నారు. పార్టీ అధిష్టానం తననే ఎంపిక చేస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. రాష్ట్రంలో మరికొందరు కాంగ్రెస్ నాయకులు కూడా తాము ముఖ్యమంత్రి పదవికి అర్హత కలిగిన గట్టి అభ్యర్థులమన్న ఆశల పల్లకీలో ఊరేగుతున్నారు. ఈ విషయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఖరి కీలకమవుతుంది. అధికార కాంగ్రెస్ తనకు తానే ఏమీ చేయలేని సందిగ్ధంలో పడితే, దీన్ని అవకాశంగా తీసుకుని ప్రధాన విపక్షం బిజెపి, అసెంబ్లీలో బలబలాల్లో చీలిక తీసుకురాడానికి ఎత్తుగడలు వేయవచ్చు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సంభవించిన ఓటమి నుంచి బిజెపి ఇంకా కోలుకోలేదు. లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను బిజెపి సాధించగలిగినా 2019 నాటి ఫలితాలతో పోలిస్తే ఆమేరకు అంతగా రాలేనట్టే. రాష్ట్ర బిజెపిలో వర్గరాజకీయాలు బాహాటంగానే బయటపడుతున్నాయి. బిజెపి కేంద్ర నాయకత్వం ఇందులో జోక్యం చేసుకుని మధ్యవర్తిత్వం వహించడానికి ఇష్టపడటం లేదు. మరో ముఖ్య విషయం జెడిఎస్‌తో పొత్తు రాష్ట్ర బిజెపికి సంకటంగానే తయారైంది.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

**క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు**

**మానవ పరమైన తప్పిదాలకు చెక్**


**వైద్యుల పని సులభతరం**


**దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు**

**రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు**

**వేగంగా నూతన ఔషధాల పరిశోధన**







మనిషి తన మేధస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేధ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

### వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

### ఔషధ పరిశోధన వేగవంతం

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

### టెలీ హెల్త్

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

**నిర్వహణ సులభతరం**

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

**వైద్య విద్య కొత్త పుంతలు**

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.



మృణాల్ ఠాకూర్ యొక్క తాజా ఫ్యాషన్ ఎంపిక

# సీక్వెల్ కి కలిసి వచ్చిన రీ రిలీజ్ బజ్..!




స్టార్ సినిమా రీ రిలీజ్ హంగామాలో భాగంగా ఒకప్పటి స్టార్ హీరోల సూపర్ హిట్ సినిమాలు రీ రిలీజ్ చేస్తూ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు.తెలుగు పరిశ్రమ నుంచి మొదలైన ఈ రీ రిలీజ్ హంగామా చిన్నగా హిందీ పరిశ్రమకు పాకింది. రీసెంట్ గా హిందీలో తుంబాడ్ సినిమా రీ రిలీజ్ చేశారు. ఆరేళ్ల క్రితం థియేట్రికల్ రిలీజైన ఈ సినిమా అప్పట్లో ఆడియన్స్ ను పెద్దగా అలరించలేకపోయింది. థియేట్రికల్ రన్ సోసోగానే నడించింది. ఐతే ఈ సినిమా ఓటీటీ రిలీజ్ తర్వాత మంచి బజ్ ఏర్పరచుకుంది. . ఈ సినిమా థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ మిస్ అయ్యామే అన్నట్టుగా సోషల్ మీడియాలో కామెంట్స్ చేశారు. అది కాస్త వైరల్ గా మారి తుంబాడ్ మేకర్స్ చెవిన పడింది. ఎలాగు తుంబాడ్ 2 తీసే ఆలోచనలో ఉన్న మేకర్స్ తుంబాడ్ ని రీ రిలీజ్ చేసి ఆ బజ్ క్యాష్ చేసుకోవాలని అనుకున్నారు. ఐతే ఊహించిన దాని కన్నా ఎక్కువగానే తుంబాడ్ రీ రిలీజ్ సెన్సేషనల్ కలెక్షన్స్ రాబట్టింది. సినిమా మొదటి వారమే 14 కోట్ల దాకా రాబట్టగా నెల రోజుల్లో ఫుల్ రన్ లో 35 కోట్ల దాకా వసూలు చేసింది. ఇదేదో స్ట్రైట్ రిలీజ్ సినిమాగా కలెక్షన్స్ రాబట్టడం ఆ సినిమా మేకర్స్ కి షాక్ ఇచ్చింది. తుంబాడ్ సినిమాను రాహి అనిల్ బర్వే డైరెక్ట్ చేశారు. సోహుం షా, హర్ష్, జ్యోతి మాల్సే, మాధవ్ హరి జోషి ప్రధాన పాత్రలుగా నటించారు. %ూశ్రీంశీ =ఝుం% - శ్రుతి హాసన్.. ఆ మూవీ నుంచి తప్పుకుందా? పాన్ ఇండియా లెవెల్ లో రీ రిలీజైన మొదటి హిందీ సినిమా ఇదే అని చెప్పొచ్చు. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి వచ్చిన ఆదరణ చూసి తుంబాడ్ 2 మీద అంచనాలు పెరిగాయి. అంతేకాదు సీక్వెల్ ను ముందు అనుకున్న దాని కన్నా ఎక్కువ బడ్జెట్ తో గ్రాండ్ స్కేల్ లోనే తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నారు. రీ రిలీజ్ టైం లో ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ తో చిత్ర యూనిట్ సూపర్ హ్యాపీగా ఉన్నారు. మరి తుంబాడ్ 2 ఏ రేంజ్ లో ప్లాన్ చేస్తారన్నది చూడాలి.



షామా సికిందర్ స్టైల్ మిమ్మల్ని మరిన్నింటి కోసం తిరిగి వచ్చేలా చేస్తుంది

# బిగ్ బాస్ లోకి బోల్డ్ బ్యూటీ.. బాల్ తో ఇప్పుడు అలా!



కన్నడ బ్యూటీ జ్యోతి రాయ్ తెలుగులో ఎలాంటి ఫ్యాన్ బేస్ దక్కించుకుందో అందరికీ తెలిసిందే. ఒకే ఒక్క సీరియల్ తో వేరే లెవెల్ లో క్రేజ్ సంపాదించుకుంది. గుప్పెడంత మనసు ధారావాహికలో యాక్ట్ చేసి అందరినీ మెప్పించింది. జగతి పాత్రలో అమ్మగా, టీచర్ గా కనిపించి మంచి మార్కులు కొట్టేసింది. సీరియల్ అంతా చీరల్లో ఎంతో పద్దతిగా కనిపించి ఫిదా చేసింది. ఆ తర్వాత సినిమాలతో పాటు వెబ్ సిరీసుల్లో ఛాన్స్ అందుకుంది. దీంతో గుప్పెడంత సీరియల్ నుంచి బయటకు వచ్చేసింది అమ్మడు. అయితే సీరియల్ లో చీరల్లో పద్ధతిగా కనిపించిన జ్యోతి రాయ్.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఉంటుంది. ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటూ ఫోటోలు పోస్ట్ చేస్తుంటుంది. పొట్టి డ్రెస్సులు, మోడ్రన్ ఔట్ ఫిట్స్ వేసుకుని పిక్స్ దిగుతూ సందడి చేస్తుంటుంది. గ్లామర్ డోస్ ఫుల్ గా పెంచేసి అలరిస్తుంటుంది. కుర్రాళ్ల మతులు పోగుడుతుంటుంది. %ూశ్రీంశీ =ఝుం% - కేతిక శర్మ.. కిల్లర్ లుక్స్ కి ఫిదా అవ్వాల్సిందే తాజాగా కొత్త పిక్ షేర్ చేసింది జ్యోతి రాయ్. షార్ట్ జీన్ నిక్కర్, పొట్టి టాప్ తో క్లీవేజ్ షో చేసింది. థైస్ షోతో మైండ్ బ్లాక్ చేసింది. ఆమె బాడీపై ఉన్న టాటూను చూపిస్తూ మాయ చేసింది. తన షైనింగ్ స్కిన్ టోన్ తో అట్రాక్ట్ చేసింది. సింపుల్ మేకప్ తో ఫిదా చేసింది. పక్కన బాల్ పై హ్యాండ్ వేసి ట్రెండీగా కూర్చుని పోజు ఇచ్చింది. ప్రస్తుతం ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. జ్యోతి రాయ్.. నయా పిక్ సూపర్ గా ఉందని కామెంట్లు పెడుతున్నారు. %ూశ్రీంశీ =ఝుం% - గోట్ మూవీ తీసింది వారి కోసమే: డైరెక్టర్ అమ్మడు థైస్ షో, గ్లామర్ స్టన్నింగ్ గా ఉందని చెబుతున్నారు. లైకులు కొడుతూ.. పిక్ ను తెగ వైరల్ చేస్తున్నారు. అందానికి పర్యాయపదమంటూ కొనియాడుతున్నారు. అదే సమయంలో జ్యోతి రాయ్ కు సంబంధించిన ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. అమ్మడు తెలుగు బిగ్ బాస్-8 సీజన్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇస్తుందని చెబుతున్నారు. అందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని అంటున్నారు. త్వరలోనే ఆమె హౌస్ లోకి వెళ్లనుందని కామెంట్లు పెడుతున్నారు. %ూశ్రీంశీ =ఝుం% - పిల్లల్ని కనడానికి భయపడుతున్న తమన్నా అయితే సీజన్ స్టార్టింగ్ నుంచే ఆమె హౌస్ లోకి వెళ్లాల్సిందని.. కానీ కొన్ని కారణాల వల్ల వెళ్లలేదని చెబుతున్నారు. ఇప్పుడు వైల్డ్ కార్డ్ ఎంట్రీకి సిద్ధమవుతోందని అంటున్నారు. హీట్ పుట్టించే పిక్స్ తో నెట్టింట ఎప్పుడూ వైరల్ అయ్యే జ్యోతి రాయ్.. బిగ్ బాస్ హౌస్ లో ఎలాంటి సందడి చేస్తుందోనని కామెంట్లు పెడుతున్నారు. మరి జ్యోతి రాయ్ వైల్డ్ కార్డు ద్వారా బిగ్ బాస్ హౌస్ లోకి ఎప్పుడు ఎంట్రీ ఇస్తుందో.. ఎలా అలరిస్తుందో వేచి చూడాలి.